

# క్రొత్త నిబంధన యందలి సువార్త గ్రంథముల పరిచయము

(మత్తయి, మార్కు లూకా,
యోహాను సువార్తలు)

రచయిత :
బ్రదర్. టి.పి. వరప్రసాదరెడ్డి

ప్రచురణ :
**షాలోం క్రిస్టియన్ అసెంబ్లీ**
# 1/183, విద్యానగర్, J.N.T.U.C. పోస్టాఫీసు,
అనంతపురము - 2. (A.P.) S. India
Cell : 94402 85883, 94406 69494

# క్రొత్త నిబంధన యందలి సువార్త గ్రంథముల పరిచయము

ప్రచురణ 19-03-2021

సర్వహక్కులు రచయితవి.

వెల : రూ. 50/-

రచయిత : **టి.పి. వరప్రసాద రెడ్డి**

**పాత నిబంధన = 39+ క్రొత్త నిబంధన = 27= 66**
**పాత నిబంధన గ్రంథము = 5+12+5+5+12=39**
**5 = మానవ చరిత్ర. 12 = ఇశ్రాయేలు చరిత్ర, 5 పద్య గ్రంథములు**
**5 = ప్రవక్తల పెద్ద గ్రంథములు. 12 = ప్రవక్తల చిన్న గ్రంథములు**
**క్రొత్త నిబంధన గ్రంథము 4+1+14+7+1=27**
**4 సువార్తలు = యేసు చరిత్ర. 1 అపో. కార్యములు = సంఘచరిత్ర**
**14 పౌలు పత్రికలు. 7 సార్వత్రిక పత్రికలు. 1 ప్రకటన**

విషయ సూచిక

| | | |
|---|---|---|
| 1. | మత్తయి సువార్త | 9-15 |
| 2. | మార్కు సువార్త | 16-25 |
| 3. | లూకా సువార్త | 26-31 |
| 4. | యోహాను సువార్త | 32-34 |
| 5. | యేసుక్రీస్తు సేవ వివరములు | 35-44 |

పబ్లిషర్స్ :

**షాలోమ్ క్రిస్టియన్ అసెంబ్లీ**

**1/183, విద్యానగర్, JNTUC పోస్టాఫీసు,**
**అనంతపురము- 515 002. (ఏ.పి.), సౌత్ ఇండియా**
**సెల్ : 9440285883, 9440669494**

# సువార్త గ్రంథముల పరిచయము

యేసుప్రభువు తన ముప్పదివ ఏట క్రీ.శ. 27లో సేవ ప్రారంభించి క్రీ.శ. 30లో ముగించి క్రీ.శ. 30 ఏప్రిల్ 7న మరణించి 9న పునరుత్థానుడయ్యాడు. మత్తయి, మార్కు, లూకా సువార్తలు సమాంతర సువార్తలు అనగా ఈ మూడింటిలో ఒక సువార్తలోని సంగతులు మిగిలిన వాటిలోను కనిపించును మార్కు సువార్తలోని విషయాలు 90%, లూకాలో 50% కలవు. మత్తయిలోని 235 వచనాలు లూకాలో ఉన్నవి. ఈ మూడింటిలో ప్రభువు మొదటి సంవత్సరములో (క్రీ.శ. 27) చేసిన సేవ వివరములు లేవు. ప్రభువు రెండు, మూడు సంవత్సరములలో (క్రీ.శ. 28–29) గలిలయలో చేసిన సేవ వివరములు ఎక్కువగా మత్తయిలో 18 అ.లో మార్కులో 9 అ.లో కలవు. లూకా సువార్తలో ప్రభువు రెండు, మూడు సం॥లో (క్రీ.శ. 28–29) గలిలయలో చేసిన సేవ వివరములు 4–9 అధ్యా.లో కలవు. పెరయలో (యోర్దాను నది అవతల) చేసిన సేవ క్రీ.శ. 30 జనవరి నుండి మార్చి వరకు మూడు నెలల సేవ వివరములు మత్తయిలో 19–20 అ.లో, మార్కు 10 అ.లో లూకాలో ఎక్కువగా అనగా 10–18అ.లో కలవు. లూకా సువార్తలో సంగతులన్నీ వరుస క్రమములో ఉండుట గమనించగలము.

ప్రభువు మొదట సంవత్సరములో (క్రీ.శ. 27) యెరూషలేములో చేసిన సేవ వివరములు యోహాను సువార్తలో మాత్రమే 1–4 అధ్యాయములలో కలవు. మత్త 4:17 వ.లో యేసు ప్రకటింప మొదలుపెట్టెను అని ఉన్నందున మత్తయి ఈ సువార్తను యేసు చేసిన ప్రకటనలుగా వ్రాసాడు. మార్కు 1:15లో యేసు ప్రకటించుచు గలిలయ (ప్రాంతము)కు వచ్చెను అని ఉన్నందున ఈ సువార్తను ప్రాంతముల ఆధారముగా ధ్యానించాలి. మత్తయి సువార్తలో ప్రభువు చెప్పిన బోధలను ప్రకటనలుగా, మార్కు సువార్తలో ప్రభువు చేసిన పరిచర్య ప్రాంతముల వారిగా చూతుము. లూకా సువార్తలో సువార్త బోధించుటతో ప్రభువు రక్షించిన కార్యములు ఎక్కువగా చూతుము. లూకా 3:23 యేసు (బోధింప) మొదలు పెట్టినప్పుడు అని ఉన్నందున యేసు బోధల ఆధారముగా లూకా సువార్తను ధ్యానించాలి. యోహాను సువార్తలో యేసు దేవుడుగా నిరూపించుకొనుట కలదు.

మత్తయి 2:4లో యేసును యూదులకు రాజుగా పుట్టినవాడు ఎక్కడ అన్నందున... రాజుగా పుట్టి, పెరిగి, సిద్ధపడుట 1:4 అ.లో కలదు. 5-25 అధ్యా.లో రాజు ప్రవక్తయైన యేసు యొక్క అధికారమును, గొప్పతనమును మత్తయి ఆరు ప్రకటనలుగా చెప్పాడు. 26-28 అధ్యా.లో ప్రాణము పెట్టిన ప్రధాన యాజకుడు. కనుక యేసును మత్తయిలో ప్రవక్తగా, రాజుగా యాజకుడుగా చూతుము. 21-28 అ.లలో చివర వారములో శిష్యుల మధ్య చేసిన బోధ మరణ పునరుత్థానములు వివరములు కలవు. 1-10అ.లో ఎక్కువగా సూచక క్రియలు, 11-25 అ.లో ఎక్కువగా ఉపమానములు కలవు.

మార్కు 10:45వ.లో మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదుగాని పరిచారము చేయుటకు... విమోచన క్రయధనముగా తన ప్రాణము ఇచ్చుటకును వచ్చెను. కనుక మార్కులో ప్రాంతముల వారీగా తిరిగి సువార్త ప్రకటించిన విషయాలు చెప్పబడ్డాయి. 1-4 అ.లలో గలిలయలోని మొదటి రెండు సేవా యాత్రల పరిచర్య, 5-7 అ.లలో మూడు, నాలుగు సేవా యాత్రల పరిచర్య, 8వ అధ్యాయములో ఐదవ సేవా యాత్ర, 9వ అధ్యాయములో ఆరవ సేవా యాత్రల పరిచర్య కలవు. 10వ అధ్యాయములో పెరయలో చివరి మూడు మాసములలో చేసిన సేవ కలదు. మరణించి పునరుత్థానము కాకముందు చివరి వారములో (క్రీ.శ. 30 ఏప్రిల్ 2 నుండి 9 వరకు) చేసిన బోధ, శ్రమలు, మరణ పునరుత్థానముల పరిచర్య మార్కులో 11-16 అధ్యాయములలో కలదు.

లూకా 19:10వ. నశించిన దానిని వెదకి రక్షించు మనుష్య కుమారుడుగా వచ్చెను. కనుక లూకా సువార్తలో పరము నుండి భూమికి వచ్చిన మానవుడు పుట్టి పెరిగిన విషయాలు 1-3 అ.లలో కలవు. 4-9 అ.లలో గలిలయ సేవ, 10-12 అధ్యాయములలో యెరూషలేముకు వెళ్ళుచు యూదయలో చేసిన సేవ, 13-18అలలో పెరయ సేవ, 19-21 అ.లలో చివరి వారములో యెరూషలేములో బోధించు సేవ 22-24 అ.లలో, మరణ పునరుత్థానముల వివరములు కలవు. యేసు మనుష్య కుమారుడని 17 పర్యాయములు లూకా సువార్తలో చెప్పబడినది.

యోహాను 20:31వ. యేసు దేవుని కుమారుడైన క్రీస్తు (అభిషిక్తుడైన దేవుడు) అని మీరు నమ్మునట్లు, నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లు వ్రాయబడెను.

కనుక ఈ సువార్తలో యేసు దేవుడుగా 1-12అ.లలో లోకమునకు జీవమిచ్చుటకు చేసిన పరిచర్యను, నాలుగు భాగాలుగా 1-4 అ., 5-8అ., 9-12అ., 13-21 అ.లలో చివరి వారములో శిష్యుల మధ్య చేసిన పరిచర్యను మూడు భాగాలుగా 13-16 అ., 17 అ., 18-21అ.గా చూతుము.

యేసు పస్కా పండుగకు వెళ్ళువాడు, సేవ చేసిన కాలములోని నాలుగు పస్కాల వివరములు ఈ సువార్తలో కలవు. మొదటిసారి 2:20, రెండవసారి (4:35), 5:1, మూడవసారి 6:4, (7:10), నాల్గవసారి (10:22), 12:12వ.లలో యెరూషలేముకు పస్కా పండుగకు వెళ్ళాడు. పండుగలకు యెరూషలేముకు వెళ్ళిన ఆధారముగా యోహాను సువార్తను ఈ రీతిగా విభజించవచ్చును. 1-2 అ., 3-4అ. క్రీ.శ. 27 సం. సేవగా, 5-6అ. క్రీ.శ. 28 సం. సేవగాను, 7-10 అ. క్రీ.శ. 29 సం. సేవగా, 11-12 అ. క్రీ.శ. 30 సం. సేవగాను, క్రీ.శ. 30 సం. 13-16 అ. శిష్యులకు మేడగదిలో / ఒలీవల కొండ మార్గమున సేవ, 17 అ. ప్రార్థన, 18-21అ. తీర్పు, మరణము, 20-21 అ. పునరుత్థానము, యోహాను సువార్తలో క్రీ.శ. 27, 28, 29, 30 సం. యేసు సేవ వేరుగా ఉన్నది.

మత్తయి, మార్కు, లూకా, యోహాను సువార్తలలో చివరి 8,6,6,11 అధ్యాయములలో చివరి వారము లోని పరిచర్య, ఆయన శ్రమలు, మరణము, పునరుత్థానములు ప్రాముఖ్యముగా చెప్పబడినవి. మత్తయిలో 28 అ. మార్కులో 16 అ. లూకాలో 24 అ. యోహానులో 23-24అ. అనగా సువార్తలలో చివరి అధ్యాయములు క్రీస్తు పునరుత్థానమును తెలుపుచున్నవి. అలాగే వాటిముందు రెండు అధ్యాయములలో మత్తయి 26-27 అ., మార్కు 14-15అ., లూకా 22-23 అ. యోహాను 18-19అ.లలో శ్రమలు మరణము కలవు.

# సువార్తలలో యేసు చెప్పిన ఉపమానములు

1) మత్త 5:13వ. మార్కు 4:21వ, లూకా 8:16-18వ. మీరు లోకమునకు ఉప్పయి యున్నారు.

2) మత్త 5:14-15వ. మార్కు 4:22-23వ., లూకా 8:16-18వ. మీరు లోకమునకు వెలుగైయున్నారు.

3) మత్త 7:24-27వ. లూకా 6:46-49వ. బండ మీద యిల్లు కట్టుకున్నవాడు.

4) మత్త 9:16వ. ఎవడును పాత బట్టకు క్రొత్త గుడ్డ మాసిక వేయడు.

5) మత్త 9:17వ. మార్కు 2:21-22వ., లూకా 5:37-39వ. పాత తిత్తులలో క్రొత్త ద్రాక్షరసము.

6) మత్త 12:29వ. మార్కు 3:27వ., లూకా 11:21-22వ. బలవంతుని యింటిలో చొచ్చి సామాగ్రి దోచుకొనుట.

7) మత్త 12:43వ. అపవిత్రాత్మ వెళ్లిపోయి, యేడు దయ్యములను వెంటబెట్టుకొనివచ్చుట.

8) మత్త 12:11-12వ. గుంటలో పడిన గొర్రె.

9) మత్త 13:3-23వ. మార్కు 4:3-9వ. లూకా 8:5-9వ., లూకా 8:5-8వ. విత్తువాడు.

10) మత్త 13:24-30వ. పొలములో మంచి విత్తనము విత్తినవాడు.

11) మత్త 13:31-32వ. మార్కు 4:30-32వ, లూకా 13:18-19వ. పరలోక రాజ్యము, పొలములో విత్తిన ఆవగింజ.

12) మత్త 13:33వ. లూకా 13:20-21వ. పరలోక రాజ్యము – పులిసిన పిండి.

13) మత్త 13:44వ. పరలోక రాజ్యము, పొలములో దాచబడిన ధనము.

14) మత్త 13:45వ. పరలోక రాజ్యము, మంచి ముత్యములను కొన వెదకు వర్తకుడు.

15) మత్త 13:47వ. సముద్రములో వేయబడిన నానా విధములైన చేపలను పట్టిన వల.

16) మత్త 13:52వ. పరలోక రాజ్యములో శిష్యుడుగా చేరిన ప్రతి శాస్త్రి.

17, 18) మత్త 18:23వ. తన దాసుల యొద్ద లెక్క చూచుకొనగోరిన యొక రాజు.

19) మత్త 20:1-16వ. ద్రాక్ష తోటలో పనివారిని కూలికి పెట్టుకొను యజమానుడు.

20) 21:28-32వ. ఒక మనుష్యునికి ఇద్దరు కుమారులు.

21) మత్త 21:33-41వ. మార్కు 12:1-9వ., లూకా 20:9-16వ. ద్రాక్ష తోట యజమాని కుమారుని చంపుట.

22) మత్త 22:1-14వ. పరలోక రాజ్యము, తన కుమారునికి పెండ్లి విందు చేసిన రాజు.

23) మత్త 24:32-35వ. మార్కు 13:28-31వ., లూకా 21:29-33వ. అంజూరపు చెట్టు.

24) మత్త 24:42-51వ. మార్కు 13:34-37, లూకా 12:35-48 యజమానుడు యింటివారికి తగిన వేళ అన్నము పెట్టుట.

25) మత్త 25:1-13వ. పెండ్లి కుమారుని ఎదుర్కొనుటకు వెళ్ళిన పదిమంది కన్యకలు.

26) మత్త 25:14-31వ. రాజకుమారుడు - తలాంతులు

27) మత్త 25:31-46వ. తన మహిమతో మనుష్య కుమారుడు - గొర్రెలు, మేకలు

28) మత్త 4:26-29వ. భూమిలో విత్తనము చల్లి నిద్రించుచుండగా తెలియని రీతిగా మొలుచుట.

29) మార్కు 13:32-36వ. యిల్లు విడిచి దేశాంతరము పోయిన యజమానుడు

30) లూకా 6:46వ. దేవుడు చెప్పిన మాటల ప్రకారము చేయకపోవుట.

31) లూకా 7:41-43వ. అప్పు ఇచ్చువాడు - ఇద్దరు రుణస్తులు.

32) లూకా 10:1-3వ. సేవకు పంపబడిన శిష్యులు - తోడేళ్ల మధ్యకు పంపబడిన గొర్రెపిల్లలు.

33) లూకా 10:25-37వ. మంచి సమరయుడు.

34) లూకా 11:5-8వ. అర్ధరాత్రి యింటికి వచ్చిన స్నేహితుడు.

35) లూకా 12:15-21వ. కలిమి విస్తరించుట - ధనవంతుడైన వెర్రివాడు.

36) లూకా 12:24:34వ. కాకులు, పువ్వులు, అడవిగడ్డి.

37) లూకా 12:36-40వ. ప్రభువు పెండ్లి విందు - ప్రభువు కొరకు ఎదురు చూచుట.

38) లూకా 13:6వ. ద్రాక్షతోట - అంజూరపు చెట్టు.

39) లూకా 14:7-11వ. పెండ్లి విందులో అగ్ర పీటము మీద కూర్చుండుట.

40) లూకా 14:12-14వ. పరలోక రాజ్యము, తన కుమారునికి పెండ్లి విందు చేసిన రాజు.

41) మత్త 18:11-13వ. లూకా 15:1-4వ. ఒక మనుష్యునికి నూరు గొర్రెలు.

42) లూకా 15:8-10వ. స్త్రీ పది వెండి నాణెములు.

43) లూకా 15:11-32వ. ఒక మనుష్యుడు - ఇద్దరు కుమారులు.

44) లూకా 16:1-13వ. అన్యాయస్థుడైన గృహనిర్వాహకుడు.

45) లూకా 17:7-10వ. దున్నువాడు, మేపువాడు.

46) లూకా 18:1-9వ. అన్యాయస్తుడైన న్యాయాధిపతి.

47) లూకా 18:9-14వ. ప్రార్థించిన ఇద్దరు మనుష్యులు.

48) లూకా 19:12-27వ. రాజకుమారుడు - మీనాలు.

గమనిక : సువార్తలలో ఉపమానములు 30 నుండి 60 వరకు కలవని తలంచుదురు. మనము 48 మాత్రమే గుర్తించుచున్నాము.

ఇందులో మొదటి ఇరువది ఏడులో పదునాలుగు మత్తయి, మార్కు, లూకా సువార్తలలో కనీసము రెండింటిలోనైనను ఉన్నవి. మిగిలిన పదమూడు మత్తయిలో మాత్రమే ఉన్నవి.

28-29 రెండు మార్కు సువార్తలో మాత్రమే ఉన్నవి.

30-48 వరకు పదునెనిమిది లూకా సువార్తలో మాత్రమే వున్నవి. యోహాను సువార్తలో ఉపమానములు లేవు.

గమనిక : యోర్దాను ఆవలి / అద్దరి ప్రాంతములు అని సువార్తలలో చెప్పబడిన ప్రాంతము చివరలో టైటిల్ పేజీలో నున్న పటములో పెరయ అని చూపబడినందున ఈ గ్రంథమందలి ధ్యానములో పెరయ అని చెప్పిన చోట యెరూషలేముకు వెళ్ళు మార్గములో యోర్దాను అద్దరి ప్రాంతము అని గమనించాలి.

# యేసు క్రీస్తు చేసిన సూచక క్రియలు

| వ. నెం. | విషయము | స్థలము | మత్తయి | మార్కు | లూకా | యోహాను |
|---|---|---|---|---|---|---|
| | క్రీ॥శ॥ 27 సం॥ | | | | | |
| 1 | నీటిని ద్రాక్షారసముగా మార్చుట | కానా | | | | 2:1-11 |
| 2 | ప్రధాని కుమారుని స్వస్థపరచుట | కపెర్నహూము | | | | 4:46-54 |
| 3 | విస్తారమైన చేపలరాశి పడుట | గలిలయసముద్రం | | | 5:1-11 | |
| 4 | అపవిత్రాత్మ పట్టిన వానిని స్వస్థపరచుట | కపెర్నహూము | | 1:21-28 | 4:33-37 | |
| 5 | పేతురు అత్తను జ్వరము నుండి స్వస్థత | కపెర్నహూము | 8:14-15 | 1:29-31 | 4:38-39 | |
| 6 | కుష్ఠరోగిని బాగుచేయుట | గలిలయ | 8:2-4 | 1:40-45 | 5:12-15 | |
| 7 | పక్షవాయువు గలవాని స్వస్థపరచుట | కపెర్నహూము | 9:1-8 | 2:1-12 | 5:17-26 | |
| | క్రీ॥శ॥ 28 సం॥ | | | | | |
| 8 | 33 యేండ్ల నుండి పడియున్నవాని స్వస్థత | యెరూషలేము | | | | 5:1-15 |
| 9 | ఊచచెయ్యిగలవానిని స్వస్థపరచుట | గలిలయ | 12:9-13 | 3:1-5 | 6:6-11 | |
| 10 | శతాధిపతి సేవకుని బాగుచేయుట | కపెర్నహూము | 8:5-13 | | 7:1-10 | |
| 11 | విధవరాలి కుమారుని బ్రతికించుట | నాయీను | | | 7:11-17 | |
| 12 | గ్రుడ్డి మూగవాడైన వానిని స్వస్థపరచుట | గలిలయ | 12:22-32 | | 11:22-28 | |
| 13 | తుఫాను నణచుట | గలిలయ | 18:18-27 | 4:35-41 | 8:22-25 | |
| 14 | సేనీయునిలోని అపవిత్రాత్మను పోగొట్టుట | గదరేనీయ | 8:28-34 | 5:1-20 | 8:26-39 | |
| 15 | రక్తస్రావము గల స్త్రీని స్వస్థపరచుట | కపెర్నహూము | 9:20-22 | 5:25-34 | 8:46-48 | |
| 16 | యాయిరు కుమార్తెను బ్రతికించుట | కపెర్నహూము | 9:18-26 | 5:22-43 | 8:41-56 | |
| 17 | ఇద్దరు గ్రుడ్డివారిని బాగు చేయుట | కపెర్నహూము | 9:27-31 | | | |
| 18 | మూగ దయ్యమును వెళ్ళగొట్టుట | కపెర్నహూము | 9:31-34 | | | |
| 19 | 5000 మందిని పోషించుట | బేత్సయిదా | 14:18-21 | 6:31-44 | 9:10-17 | 6:1-14 |
| 20 | ప్రభువు నీటిపై నడచుట | గలిలయసముద్రం | 14:18-21 | 6:45-52 | | 6:15-21 |
| | క్రీ॥శ॥ 29 సం॥ | | | | | |
| 21 | కానాను స్త్రీ కుమార్తె స్వస్థత | సురోఫెనికయ | 15:21-28 | 7:24-30 | | |
| 22 | చెవుడు గల నత్తివానిని స్వస్థపరచుట | దెకపోలి | | 7:31-37 | | |
| 23 | 4000 మందిని పోషించుట | దెకపోలి | 15:29-38 | 8:1-9 | | |
| 24 | గ్రుడ్డి వారికి దృష్టినిచ్చుట | బేత్సయిదా | | 8:22-26 | | |
| 25 | చంద్ర రోగిలోని అపవిత్రాత్మను పోగొట్టుట | తాబోరుపర్వతం | 17:14-21 | 9:14-29 | 9:37-42 | |
| 26 | చేప నోట అరషెకేలు | కపెర్నహూము | 17:24-27 | | | |
| 27 | పదిమంది కుష్ఠ రోగులను బాగుచేయుట | సమరయ | | | 17:11-19 | |
| 28 | పుట్టు గ్రుడ్డివానిని బాగుచేయుట | యెరూషలేము | | | | 9:1-41 |
| | క్రీ॥శ॥ 30 సం॥ | | | | | |
| 29 | లాజరును 4 దినాల తర్వాత బ్రతికించుట | బేతనియ | | | | 11:1-44 |
| 30 | దయ్యము పట్టిన స్త్రీని స్వస్థపరచుట | పెరయ | | | 13:10-17 | |
| 31 | జలోదర రోగము గలవానిని స్వస్థపరచుట | పెరయ | | | 14:1-6 | |
| 32 | గ్రుడ్డి బర్తిమయిని బాగుచేయుట | యెరికో | 20:29-34 | 10:46-52 | 18:35-43 | |
| 33 | అంజూరపు చెట్టును శపించుట | యెరూషలేము | 21:18-19 | 11:12-14 | | |
| 34 | మల్కు చెవిని బాగుచేయుట | యెరూషలేము | 26:51-52 | 14:47-48 | 22:49-50 | 17:10-11 |
| 35 | రెండవసారి చేపలరాశిని పట్టించుట | గలిలయసముద్రం | | | | 21:1-11 |

**గమనిక :** యోహాను 20:30 వ.ప్రకారం గ్రంథమందు వ్రాయబడని అనేక సూచకక్రియలు కలవు.

# మత్తయి సువార్త (రాజు)

## క్రీ.శ. 66 (4+3+3+3+5+2+5+3 = 28 అధ్యాయాలు)

(యేసును దేవుడుగా యూదులకు రాజుగా చూపుచు యేసు ప్రకటనల ఆధారముగా వ్రాయబడినది)

మత్తయి 2:2వ.లో యూదుల రాజుగా పుట్టిన వాడ్కెడున్నాడు ? అన్న ప్రశ్నకు జవాబు మీకా 5:2లో నుండి "బెత్లెహేము ఎఫ్రాతా, యూదా వారి కుటుంబములో నీవు స్వల్ప గ్రామమైనను నా కొరకు ఇశ్రాయేలీయులను ఏలబోవువాడు నీలో నుండి వచ్చును" అని చెప్పబడినది. కనుక బైబిలులో క్రొత్త నిబంధనలో నున్న ప్రశ్నకు పాత నిబంధనలో జవాబు కలదు. ఈ సువార్త యందు 17 పర్యాయాలు రాజు అను పదము, 56 పర్యాయాలు రాజ్యము అని ఉన్నందున క్రీస్తును దేవుడుగా, రాజుగా, 30 ఉపమానాలు, 20 సూచక క్రియల ద్వారా తెలుపబడుచున్నది. అక్కడే "పురాతన కాలము మొదలుకొని శాశ్వత కాలము ఆయన ప్రత్యక్షమగుచుండెను" అన్నందున ఆదికాండము మొదలు అందరికి ప్రత్యక్షమైనవాడు, బెత్లెహేములో జన్మించిన ఈ యేసే అని గమనించగలము.

1-10 అ.లో ఎక్కువగా సూచక క్రియలు, 11-25 అ.లో ఎక్కువగా ఉపమానములు కలవు.

మత్త 4:17వ.లో యేసు ప్రకటింప మొదలు పెట్టెను అని ఉన్నందున మత్తయి ఈ సువార్తను యేసు చెప్పిన బోధనలను ప్రకటనలుగా వ్రాసాడు. కనుక మత్తయి సువార్తను ఆరు ప్రకటనలుగా విభజించగలము.

**1-4అ. :-** మత్తయి సువార్త మొదటి నాలుగు అధ్యాయములలో జననము, బాల్యము, బాప్తీస్మము, శోధనలో జయించుట ద్వారా ప్రకటించు సేవకు సిద్ధపడినట్లు గుర్తించగలము.

**5-7 అ.:-** మత్తయి 4:17, అప్పటి నుండి యేసు పరలోక రాజ్యము సమీపించియున్నది గనుక మారుమనస్సు పొందుడని చెప్పుచు ప్రకటింప మొదలు పెట్టెను అన్నందున తరువాత వున్న 5వ. అధ్యాయముతో మొదటి ప్రకటనలు ప్రారంభమగును. 7:28లో యేసు ఈ మాటలు చెప్పి ముగించినప్పుడు అన్నందున 7వ అధ్యాయములో మొదటి ప్రకటన ముగించును కనుక 5-7అ. మొదటి మాటల ప్రకటన అని గుర్తించగలము.

**8-10అ.:-** 8వ అధ్యాయముతో రెండవ ప్రకటన ప్రారంభమై 11:1వ.లో యేసు తన శిష్యులకు ఆజ్ఞాపించుట చాలించిన తరువాత అన్నందుకు 8-10అ. రెండవ ప్రకటన. ప్రభువు శక్తిని కనుపరచు పది స్వస్థతలుగల ఆజ్ఞలతో, శిష్యులు మరియు ఇశ్రాయేలీయుల మధ్య ప్రభువు శక్తిని ప్రదర్శించిన రెండవ ప్రకటన అని గుర్తించగలము.

**11-13 అ. :-** మరియు వారి పట్టణములలో బోధించుటకు / ప్రకటించుటకు అక్కడ నుండి వెళ్లిపోయెను అన్నందున 11వ అధ్యాయముతో మూడవ ప్రకటన ప్రారంభ మగును. యేసుపై వ్యతిరేకత, త్రునీకారము 11-12 అ.లలో ఎక్కువగా కనిపించును. కనుక ప్రవక్తలకంటే (11:9), దేవాలయంకంటే (12:6), విశ్రాంతి దినము కంటే (12:8) యోనా కంటే (12:41), సొలోమోను కంటే (12:42) గొప్పవాడు అని చెప్పబడినది. 13 అ.లో శిష్యులకు ఉపమానములు చెప్పి, విశదీకరించుట కలదు. 13:53, యేసు ఈ ఉపమానములు చెప్పిన తరువాత అన్నందున 11-13అ. యేసు గొప్పతనము తెలుపు పరలోక ఉపమానములతో కూడిన మూడవ ప్రకటనగా గుర్తించాలి.

**14-18అ. :-** మరియు ఆయన అక్కడనుండి వెళ్లి స్వదేశమునకు వచ్చి, సమాజ మందిరమునకు వచ్చి బోధించాడు. కనుక నాలుగవ ప్రకటన 14వ అ.లో ప్రారంభమగును. గొప్ప విశ్వాసము (15:28), మోషేకంటే, ఏలియాకంటే (17:5) గొప్పవాడు అని చెప్పబడినది. 19:1వ.లో యేసు ఈ మాటలు చెప్పి చాలించిన తరువాత అని ఉన్నందున 18 అ.తో నాల్గవ ప్రకటన / ప్రదర్శన ముగించినది. ఈ భాగములో యేసు అన్నిటికంటే, అందరి కంటే గొప్పవాడు అని ఉన్నందున 14-18అ. యేసు గొప్పతనమును కనుపరచు నాల్గవ ప్రకటన అని గమనించగలము. ఈ నాల్గవ ప్రకటన సంఘ జీవనము, క్రమశిక్షణలను గూర్చిన బోధ (14-15అ.), మరియు ఆరు స్వస్థతలతో కూడినది (16-18అ.). 19:1వ.లో గలిలయ నుండి యోర్దాను అద్దరి నున్న యూదయ ప్రాంతములకు వచ్చెను అన్నందున పైనున్న నాలుగు ప్రకటనలు గలిలయ ప్రాంతములో చెప్పబడినవి.

**19-20 అ. :-** తరువాత 19-20 అ. చెప్పబడిన ఈ ఐదవ ప్రకటన యోర్దాను అద్దరినున్న యూదయ ప్రాంతములో అనగా పెరయలో పరలోకపు స్థితిని గూర్చి

చెప్పబడినదని గమనించాలి. మత్త 21 అ.లో యెరూషలేము సమీపించాడని అన్నందున 19-20 అ. పెరయలో చెప్పిన పరలోక స్థితిని గూర్చిన ఐదవ ప్రకటన / ప్రదర్శన ముగిసింది.

**21-25 అ. :-** తరువాత మత్త 21:1లో యెరూషలేమునకు సమీపించి ఒలీవ చెట్ల కొండ దగ్గర ఉన్న బేత్సగేకు వచ్చినపుడు అన్నందున 21 అ. నుండి ఆరవ ప్రకటన ప్రారంభమై యెరూషలేములో ప్రకటించాడని గుర్తించగలము.

**26:1వ.లో** యేసు ఈ మాటలు అన్నియు చెప్పి చాలించిన తరువాత అన్నందున ఆరవ ప్రకటన 21-25 అ. యెరూషలేములో ప్రకటింపబడి 25 అ.తో ప్రకటనలన్ని ముగించబడినవి.

మత్త 20:28లో మనుష్య కుమారుడు విమోచన క్రయధనముగా తన ప్రాణము నిచ్చుటకును వచ్చెనని చెప్పిన వాటి నెరవేర్పుగా 26-28అ.లో 26 అ.లో పట్టబడి, 27 అ.లో మరణము, 28అ.లో పునరుత్థానుడగుట చూతుము.

1-4అ. జనన, బాల్య, బాప్తీస్మములు, శోధనలో జయించి ప్రకటనకు సిద్ధపడుట.

5-7అ. గలిలయలో ప్రభువు శక్తిని గూర్చిన ప్రారంభ ప్రకటన (బోధ + రెండు ఉపమానములు)

8-10అ. గలిలయలో ప్రాణాత్మ దేహాలు, సృష్టిపై ప్రభువు శక్తి ప్రదర్శన (పది సూచక క్రియలు + రెండు ఉపమానములు)

11-13అ. గలిలయలో ప్రభువు గొప్పతనము - ఉపమానాల ద్వారా ప్రకటన. (రెండు సూచక క్రియలు + 12 ఉపమానములు)

14-18అ. గలిలయలో మెస్సియాగా ప్రభువు గొప్పతనము - ప్రభావము, ప్రకాశముల ప్రదర్శన. (ఆరు సూచక క్రియలు + 5 ఉపమానములు)

19-20 అ. పెరయలో పరలోక స్థితిని గూర్చి శిష్యులకు ప్రకటన. (ఒక సూచక క్రియ + ఒక ఉపమానములు)

21-25అ. యెరూషలేములో ప్రవేశము, ప్రకటన. (ఒక సూచక క్రియ + 8 ఉపమానములు)

26-28అ. మరణ, పునరుత్థానముల ప్రదర్శన, 28:20వ.లో శిష్యులను సర్వలోకము సువార్త ప్రకటించమన్నాడు.

# మత్తయి సువార్తను ఈ రీతిగా విభజించి ధ్యానించాలి

## (4+3+3+3+5+(2+5)+3=28 అధ్యాయాలు

1) 1-4 అ. జనన, బాల్య, బాప్తీస్మములు, శోదనలో జయించి సేవకు సిద్ధపడుట.

1అ. జననము (క్రీ.పూ. 4) యూదయ బేత్లెహేములో, 2అ. బాల్యము (క్రీ.శ. 26 వరకు), గలిలయ నజరేతులో, 3అ. బాప్తిస్మము (క్రీ.శ 27 ప్రారంభమయిన) యోర్దానులో, 4అ. (క్రీ.శ. 27) శోధనలో జయం, నజరేతులో సేవ ప్రారంభం.

2) 5-7 అ. (క్రీ.శ.28) గలిలయలో ప్రభువు శక్తిని గూర్చిన ప్రారంభ ప్రకటన (బోధ) (కొండ మీద మాటల ద్వారా సేవ) రెండు ఉపమానములు. 5అ. మనలో ఒకరికి, మరొకరికి గల సంబంధమును గూర్చిన హెచ్చరికలు. 6అ. మనకు మన ప్రభువుకు గల సంబంధమును గూర్చిన హెచ్చరికలు. 7అ. మనము చేయకూడనివి - చేయవలసినవి.

3) 8-10అ. (క్రీ.శ. 28) - (ప్రాణాత్మ దేహాలు, సృష్టివి) గలిలయలో ప్రభువు శక్తి ప్రదర్శన. (ఆజ్ఞాపించుట ద్వారా) 8-9అ. అభ్యంతరాల మధ్య దైవత్వ నిరూపణ - అన్ని అక్కరలు తీర్చినవాడు, రెండు ఉపమానములు. పది సూ.క్రి. 8అ. సర్వశక్తి గల క్రీస్తు. 9అ. సర్వాధికారియైన క్రీస్తును సూచించు క్రియలు. 10అ. శిష్యులకు అధికారము, శక్తినిచ్చి సేవకు పంపుట.

4) 11-13అ. (క్రీ.శ. 28) గలిలయలో ప్రభు గొప్పతనము - అధికారము (11-12అ.) 12 ఉపమానాల ద్వారా బోధ (13 అ.)

11అ. యోహానును గూర్చిన సాక్ష్యము - యోహాను కంటే గొప్పవాడైన క్రీస్తు, ప్రవక్త కంటే గొప్పవాడైన క్రీస్తు. 11:9.

12అ. ప్రభువు గొప్పతనము - ఆలయము, విశ్రాంతి దినము కంటే, యోనా కంటే, సొలోమోనులకంటే గొప్పవాడు. 12:6,8,41,42.

13అ. పరలోక ఉపమానములు - పరలోక ప్రణాళిక. 12 ఉపమానాలు - రెండు సూచక క్రియలు.

5) 14-18అ. (క్రీ.శ. 29) గలిలయలో మెస్సియాగా ప్రభువు గొప్పతనము.

మాటలు, ఆజ్ఞలు ఐదు ఉపమానాల ద్వారా అధికారము, ప్రభావము, ప్రకాశముల (17:2), ప్రదర్శన. ఐదు ఉపమానాలు - ఆరు (2+3+1)

సూచక క్రియలు, (14:1–5:20వ. యూదుల మధ్య : 14:19,32), (15:21 – 16:12వ. అన్యుల మధ్య 15:28) (16:13–28అ. 20అ. శిష్యుల మధ్య (సేవకు సిద్ధపరచుట) 17:2,27)

14అ. సృష్టిపై ప్రభువు అధికారము. 15అ. గొప్ప విశ్వాసము (28వ.) 16అ. దేవుని కుమారుడైన క్రీస్తు – సంఘము.

17అ. ప్రభువు ప్రకాశము – (రూపాంతరపు కొండపై)

18అ. దీనత్వమును గూర్చిన ఉపదేశము (1–14వ.) ప్రభువు తన అధికారము శిష్యులకు ఇచ్చుట (15–35వ.)

6) 19–20అ. పెరయలో సేవ, పరలోక స్థితిని గూర్చిన మాటల ద్వారా శిష్యులకు బోధ (క్రీ.శ. 30 జన. – మార్చి) పెరయలో, యెరూషలేము మార్గములో బోధ (20:17–34) ఒక ఉపమానము – ఒక సూచక క్రియ.

19అ. సమస్తమును విడిచి ప్రభువును వెంబడించుట. 20అ. పనికి ఫలమిచ్చు ప్రభువు.

7) 21–25అ. పట్టణ ప్రవేశము – యెరూషలేములో సేవ (క్రీ.శ. 30 ఏప్రిల్)

21అ. యెరూషలేములోనికి ప్రవేశము. 22అ. శాస్త్రుల, పరిసయ్యుల ప్రశ్నలకు జవాబులు. 23అ. ప్రభువు రెండవ రాకడ.

24అ. ప్రభువు భూమిపైకి వచ్చి జనాంగములకు తీర్పు తీర్చుట.

25అ. ప్రభువు రెండవ రాకడ వివరములు.

8) 26–28అ. మరణ, పునరుత్థానముల ప్రదర్శన (క్రీ.శ. 30, ఏప్రిల్ 7,9)

26అ. ప్రభువు పట్టబడుట, అన్యాయపు తీర్పు 27అ. మరణము, 28 అ. ప్రభువు పునరుత్థానము.

# మత్తయి సువార్తలో నున్న 20 సూచక క్రియలు

1) **1-4అ. జనన, బాల్యములు (1-2అ.) :-** బాప్తిస్మము, శోధనలు (3-4అ.) (ఇందులో సూచక క్రియలు లేవు).

2) **5-7అ. ప్రభువు శక్తిని గూర్చి బోధ** (ఇందులో సూచక క్రియలు లేవు)

   5అ. మనలో ఒకరికి, మరొకరికి గల సంబంధమును గూర్చిన హెచ్చరికలు.

   6అ. మనకు ప్రభువుకు గల సంబంధమును గూర్చిన హెచ్చరికలు.

   7అ. మనము చేయకూడనివి - చేయవలసినవి.

3) **8-10అ. పది సూచక క్రియలు ద్వారా, గలిలయలో ప్రభువు శక్తి ద్వారా దైవత్వ నిరూపణ (క్రీ.శ. 28)**

   8-9అ.లో సృష్టి మీద 1+శరీరము మీద 6+ మరణము మీద 1 + మనసు మీద 2, పది సూచక క్రియలు చేసి పాపములు క్షమించు (ఆత్మ మీద) అధికారము కలవాడని నిరూపించాడు.

   8అ. 1) కుష్టు రోగి స్వస్థత 1-4వ. 2) శతాధిపతి దాసుని స్వస్థత 5-13వ. 3) పేతురు అత్త స్వస్థత 14-17వ, 4) గాలిని నీటిని గద్దించి నిమ్మలము చేయుట. 23-27వ. 5) గదరేనీయుల దేశస్తుల స్వస్థత 28-34వ.

   9అ. 6)1-8వ. పక్షవాయువు గలవాని స్వస్థత, 10) 32-34వ. దయ్యము పట్టినవాని స్వస్థత.

   (8:18-22వ. శిష్యత్వపు విలువ, 9:9-17వ. శిష్యత్వపు అవసరత).

4) **11-13అ. ఉపమానముల ద్వారా ప్రభువు గొప్పతనము నిరూపణ :-** గలిలయలో ప్రభువు గొప్పతనము (11-12అ.) ఉపమానముల ద్వారా (13అ.) బోధ, రెండు సూచక క్రియలు. 12 అ.లో 1) ఊచ చెయ్యి గలవాని స్వస్థత. 9-13వ. 2) దయ్యము పట్టిన గ్రుడ్డివాని బాగుచేయుట 22వ.

5) **14-18అ. ప్రభువు గొప్పతన ప్రదర్శన :-** యూదుల మధ్య (14:1-15:20), అన్యుల మధ్య (15:21-16:12), శిష్యుల మధ్య (16:12-18...18అ.) చేసిన ఆరు సూచక క్రియలు, బోధలు (క్రీ.శ. 29)

   14అ.లో యోహాను చంపబడ్డాడు. యేసు బోధించి 1) భోజనము పెట్టెను. 13-21వ. 2) నీటిపై నడచెను 22-33వ.

15అ.లో 3) సురోఫేనికయ స్త్రీ కుమార్తె స్వస్థత. 21–28వ. 4) మరొకసారి భోజనము పెట్టాడు. 32–39వ.

17అ.లో 5) చాంద్రరోగికి స్వస్థత కలిగింది. 9–18వ. 6) చేప నోటిలో నాణెము దొరికినది. 24–27వ.

6) **19–20అ. పెరయలో సేవ శిష్యులకు హెచ్చరికలు, ఒక సూచక క్రియ (క్రీ.శ. 30, జన–మార్చి)** పెరయలో 20అ.లో 1) ఇద్దరు గ్రుడ్డివారిని బాగుచేయుట 29–34వ.

7) **21–25అ. యెరూషలేములో సేవ :–** రాజు తృణీకరించబడుట (21–23అ.) – ఒలీవ కొండపై శిష్యులతో (24–25అ.) ఒక సూచక క్రియ (క్రీ.శ. 30 ఏప్రిల్)

యెరూషలేములో 21అ.లో 1) ఫలించని అంజూరపు చెట్టు ఎండిపోవుట (18–20వ.)

8) **26–28అ. మరణ, పునరుత్థానముల ప్రదర్శన (క్రీ.శ. 30 ఏప్రిల్ 7,9) :–** 26అ.అన్యాయపు తీర్పు, 27అ.ప్రభువు మరణము, 28అ. ప్రభువు పునరుత్థానము.

## శిష్యులతో ప్రభువు – శిష్యుల ఏర్పాటు, తర్ఫీదు

1) శిష్యులను రక్షణకు పిలచుట :– యోహాను 1:40–51
2) శిష్యులను సేవకు పిలచుట :– మత్త 4:18–22, మార్కు 1:17–20, లూకా 5:1–11, యోహా 3:22, 4:3
3) శిష్యులకు సేవకు ఏర్పరచి, నియమించుట :– మత్త 10–మార్కు 3:13–15, లూకా 6:12–13వ.
4) శిష్యులకు నేర్పించి సేవకు సిద్ధపరచుట :– మత్త 13అ., 16–17అ. మార్కు 4–8అ. యోహా 12–21అ.
5) శిష్యులకు సేవను గూర్చి హెచ్చరించుట :– మత్త 18–23అ., లూకా 17–19అ.
6) శిష్యులను సేవకు పంపుట :– మత్త 10:1–33వ., మార్కు 6:7–11అ., లూకా 9:1–2వ.

# మార్కు సువార్త (సేవకుడు)

## (క్రీ.శ. 57-62) (4+3+2+1+3+3=16అ.)

(యేసును సేవకుడుగా చూపుచు రోమీయులకు ప్రకటించిన ప్రాంతాల ఆధారంగా వ్రాయబడినది)

మార్కు 10:45వ. మనుష్య కుమారుడు పరిచారము చేయుటకు.. ప్రాణము ఇచ్చుటకు వచ్చెననెను. మార్కు 1:1లో దేవుని కుమారుడైన యేసుక్రీస్తు సువార్త ప్రారంభము అన్నందున యేసును సువార్త పరిచారకుడుగా ఈ సువార్తలో చూతుము. మత్త 4:17వ.లో యేసు ప్రకటింప మొదలు పెట్టెను అని, మార్కు 1:15లో యేసు ప్రకటించుచు గలిలయ (ప్రాంతము)కు వచ్చెను అని ఉన్నందున ప్రభువు భూమిపై పరిచారకుడుగా తిరిగిన ప్రాంతముల ఆధారంగా మార్కు సువార్తలో యేసు సేవ వ్రాయబడింది. సేవలో ఒక ప్రాంతము నుండి మరొక ప్రాంతానికి వెనువెంటనే ప్రభువు వెళ్లినట్లు చూపించు వెంటనే అను పదము 45 సార్లు మూలభాషలో తెలుగు బైబిలులో 33సార్లు ఈ సువార్తలో కనిపించును. యేసు చెప్పిన ఉపమానములకన్న సూచక క్రియలకు వాటిని చేసిన ప్రాంతాలకు ప్రాముఖ్యత వున్నందున మార్కు సువార్త పనులు చేసిన ప్రాంతముల ఆధారంగా విభజించాలి. మార్కు సువార్తలో 19 సూచక క్రియలు, 11 ఉపమానములు కలవు.

గలిలయలోని సేవ ఆధారంగా ఆరు సేవ యాత్రలు

1-4అ.లో గలిలయలో ఒకటి, రెండు సేవ యాత్రలు.

5-7అ.లో గలిలయలో మూడు, నాలుగు సేవ యాత్రలు (7వ అధ్యాయములో నాల్గవ యాత్ర వివరాలు మరియు ఐదవ యాత్ర వివరములు బయటి ప్రాంతములలో చేసిన సేవ వివరములు కలవు)

8అ.లో గలిలయలో ఐదవ సేవ యాత్ర. 9అ.లో గలిలయలో ఆరవ సేవ యాత్ర కలదు. (ఆరు సేవ యాత్రల మధ్య ఐదు పర్యాయాలు బయటి ప్రాంతములలో చేసిన సేవ వివరములు కలవు)

2. గెరాసీనుల దేశానికి వెళ్ళాడు. 5:2-20వ. 3.గలిలయ అవతల వున్న అరణ్యములోనికి వెళ్లి ఐదువేల మందికి ఆహారము పెట్టాడు. 6:32-53వ.

4. గలిలయపై నున్న తూరు, సీదోనుకు వెళ్ళుట, సురోఫేనికయ స్త్రీ కుమార్తెను బాగుచేయుట. 7:24-30వ. 5. రూపాంతరపు కొండపైకి వెళ్ళాడు. దయ్యము పట్టినవాని స్వస్థత, ఉపవాస ప్రార్ధన అవసరత. 9:1-29వ.

గ్రంథ విభజనలో ఈ ఐదుమారులు బయటకు వెళ్ళుట బ్రాకెట్‌లో చూపబడినవి.

1-9అ. గలిలయలో సేవ. (క్రీ.శ. 28-29). 10అ.పెరయలో సేవ. 11-16అ. యెరూషలేములో సేవ,

1) **గలిలయలో మొదటి సేవ యాత్ర. (ఐదు సూచక క్రియలు)...** 1-3:12వ.

(సేవ ప్రారంభము 1:14-2:12, 1అ.సేవకు సిద్ధపాటు)

(సేవలో విమర్శలు 2:13-3:12 శిష్యులను సేవకు పిలచుట - 2అ. స్వస్థతలు, బోధ - 3:1-12వ. స్వస్థత)

(గలిలయ ఆవలి కొండకు వెళ్లి, 12 మందిని పిలిచి పనికి నియమించుట.

2) **గలిలయలో రెండవ సేవ యాత్ర - వ్యతిరేకతలు.** (రెండు సూచక క్రియలు).... 3:20-4అ. 3:20-25 ఆయన ఇంటివారితో, 4అ.లో శిష్యులకు ఉ పమానములు చెప్పి విశదపరచుట. (గెరాసీనుల దేశానికి, (దెకపోలి ప్రాంతములో గెరాస, గదర, నగరాలు) (5:2-20వ.)

3) **గలిలయలో మూడవ సేవ యాత్ర - వ్యతిరేకతలు** (నాలుగు సూచక క్రియలు)... 5:21-6:31వ.

5:21-43వ. యాయీరు కుమార్తె స్వస్థత, రక్తస్రావముగల స్త్రీ స్వస్థత -

6అ. బాప్తీస్మమిచ్చు యోహాను మరణము, శిష్యులను ఇద్దరిద్దరినిగా సేవకు పంపుట.

(అరణ్యములో బోధించి ఐదు వేల మందికి తృప్తిగా ఆహారము పెట్టుట. 6:32-35వ)

4) **గలిలయలో నాల్గవ సేవ యాత్ర - వ్యతిరేకతలు** (రెండు సూచక క్రియలు)... 6:53-7:23వ. 7:1-23వ, పారంపర్యాలు - వాక్యము.

(తూరు, సీదోనుకు వెళ్ళుట, సురోఫేనికయ స్త్రీ కుమార్తెను బాగుచేయుట, 7:24-30వ.)

**5) గలిలయలో ఐదవ సేవ యాత్ర (రెండు సూచక క్రియలు).... 8అ.,**

8అ. నాలుగు వేల మందికి ఆహారమిచ్చుట, తగ్గింపును గూర్చిన బోధ. (రూపాంతరపు కొండ, దయ్యము పట్టిన వాని స్వస్థత, ఉపవాసము, ప్రార్థన అవసరత. 9:1-29)

**6) గలిలయలో ఆరవ సేవ యాత్ర (ఒక సూచక క్రియ).... 9అ.**

9అ. శిష్యులు కడపటివారుగా వుండవలెనని చెప్పుట. 9:30-50వ.

10అ. పెరయలో, యెరూషలేముకు వెళ్ళు మార్గములో సేవ. (సూ.క్రి. 1) (క్రీ.శ. 30 జన- మార్చి)

**7) పెరయలో సేవ (10:1-31వ.) :-** యెరూషలేముకు వెళ్ళు మార్గములో గ్రుడ్డివాని స్వస్థత, సేవ (32-52వ.)

సారాంశము :- 10:35-45వ అందరికీ పరిచారకుడు, దాసుడైన వాడే, గొప్పవాడు, ప్రముఖుడు.

వివాహాలలో ఇద్దరు ఒకటగుట (10:1-12వ.) శిష్యులలో పెద్దలు చిన్నలగుట.(10:13-16వ.)

మొదటివారు చివరివారగుట (10:17-31వ.) సేవకులు పాలకులగుట. (10:32-45వ.)

**8) యెరూషలేములో సేవ :-** (రెండు సూచక క్రియలు 11:12, 14:47) (క్రీ.శ. 30 ఏప్రిల్)... 11-13అ.

11అ. దేవాలయములో బోధ - 12అ. ఉపమానముతో బోధ - 13అ. రెండవ రాకడ.

**9) యెరూషలేములో తీర్పు - మరణము .... 14-16వ.**

# మార్కు సువార్తలోని 19 సూచక క్రియలు (19/35)

## 1–9 అ. గలిలయ సేవలో సూచక క్రియలు

**1-3 అ. గలిలయలో మొదటి యాత్రలో :-**

1) అపవిత్రాత్మ పట్టినవాని స్వస్థత 1:21-28వ.

2) పేతురు అత్త 1:29-31వ.

3) కుష్టు రోగి 1:40-45వ.

4) ఊచ చెయ్యిగల వానిని బాగుచేయుట. 3:1-5వ.

**2) 3:20-4 అ. గలిలయలో రెండ యాత్రలో :-**

6) గాలిని నీటిని గద్దించి నిమ్మలము చేయుట. 4:35-41వ.

(రెండవ సేవ యాత్ర తరువాత (7) గదరేనీయుల దేశస్తుల స్వస్థత 5:1-20వ.)

**3) 5:21-6:31వ. గలిలయలో మూడవ యాత్ర :-**

8) రక్తస్రావ రోగి 5:25-34వ. 9) అధికారి కుమార్తె 5:22-43వ. (మూడవ సేవ యాత్ర పిదప 10) 5000 భోజనము పెట్టెను 6:31-44వ. 11) నీటిపై నడిచెను 6:45-52వ.)

**4) 6:53-57వ. గలిలయలో నాల్గవ యాత్ర :-**

12) సురోఫేనికయ స్త్రీ కుమార్తె స్వస్థత పొందినది. 7:24-30వ. 13) చెవుడు నత్తి గలవాడు. 7:31-37వ.

**5) 8అ. గలిలయలో ఐదవ యాత్ర :-**

14) 4000 మందికి ఆహారము పెట్టుట. 8:1-9వ. 15) గ్రుడ్డివారిని బాగుచేయుట. 8:22-26వ.

**6) 9అ. గలిలయలో ఆరవ యాత్ర :-**

16) చాంద్ర రోగికి స్వస్థత కలిగింది. 9:14-29వ.

10అ. యెరూషలేము మార్గములోని పెరయ సేవలో సూచక క్రియలు. 17) గ్రుడ్డి బర్తిమయిని బాగుచేయుట. 10:46-52వ. 11-16అ. యెరూషలేము సేవలో సూచక క్రియలు.

18) అంజూరపు చెట్టు ఎండిపోవుట 11:12-14వ. 19) మల్కు చెవిని బాగుచేయుట. 14:47-48వ.

## యేసు యొక్క ఒక దిన సేవ.

యేసు ఈ సువార్తలో సువార్త సేవకుడు కనుక సువార్త సేవకులకు ఈ పరిచర్య ఎంతో మాదిరి. ఒక రోజు పలు స్థలాలలో చేసిన, పలు సేవలు 1:16-35అ.లో కలదు.

1) 1:35 ఆయన పెందలకడనే లేచి అరణ్య ప్రదేశమునకు వెళ్లి, ప్రార్థన చేసెను. 2) 1:17-20 వెంటనే యేసు నా వెంబడి రండని పిలిచాడు (ఆత్మల సంపాదన) 3) 1:17 మిమ్మును మనుష్యులను పట్టు జాలరులుగా - సేవకులుగా చేసెదనని చెప్పెను. 4) 1:21 వెంటనే ఆయన విశ్రాంతి దినమున సమాజ మందిరములో బోధించెను. 5) 1:25-26 యేసు అపవిత్రాత్మను గద్దించి వానిని విడిచిపోవునట్లు చేసాడు. 6) 1:30 వెంటనే సీమోను అత్తజ్వరముతో పడియుండగా, స్వస్థపరచాడు 7) 1:31 సీమోను అత్తను పరిచారకులుగా మార్చాడు. 8) 1:32 సాయంకాలము, యింటిలో కూడిన సకల రోగులను స్వస్థపరచి సువార్త ప్రకటించాడు.

## యేసు యొక్క మరొక దినసేవ 4-5అ.

1) 4:1-34వ.శిష్యులకు ఉపమానాల ద్వారా బోధ. 2) 4:35-41వ. గలిలయ సముద్రములో శిష్యులతో ప్రయాణము. 3) 5:1-20వ. దెకపోలిలో దయ్యము పట్టిన వాని బాగుచేయుట. 4) 5:21-43వ. సముద్ర ప్రయాణము చేసి తిరిగి వచ్చి రక్తస్రావ స్త్రీని, యాయీరు కుమార్తెను స్వస్థపరచుట.

## దయ్యములను వాటి అధిపతియగు అపవాదిని వెళ్ళగొట్టు యేసు

**లూకా 8:26-34వ. గెరసీనీయుల దేశములో దయ్యములు పట్టిన వాని స్వస్థపరచుట :-** వారు గలిలయకు ఎదురుగా ఉండు గెరసీనీయుల దేశమునకు వచ్చి ఆయన ఒడ్డున దిగినప్పుడు ఆ ఊరివాడొకడు దయ్యములు పట్టినవాడై, బట్టలు కట్టుకొనక, సమాధులలోనే ఉండువాడు ఆయనకు ఎదురుగా వచ్చి యేసును చూచి, కేకలు వేసే ఆయన యెదుట సాగిలపడి యేసూ, సర్వోన్నతుడైన దేవుని కుమారుడా, నాతో నీకేమి ? నన్ను బాధ పరచకుమని నిన్ను వేడుకొనుచున్నాను అని కేకలు

వేసి చెప్పెను. ఏలయనగా ఆయన ఆ మనుష్యుని విడిచి వెలుపలికి రమ్మని ఆ అపవిత్రాత్మకు ఆజ్ఞాపించెను. అక్కడున్న విస్తారమైన పందుల లోనికి పోవుటకు సెలవిమ్మని ఆ పవిత్రాత్మలు ఆయనను వేడుకొనగా ఆయన సెలవిచ్చెను. అప్పుడు దయ్యములు ఆ మనుష్యుని విడిచిపోయెను.

మత్త 12:22 అప్పుడు దయ్యముపట్టిన గ్రుడ్డివాడును మూగవాడునైన యొకడు ఆయన యొద్దకు తేబడెను. ఆయన వానిని స్వస్థపరచి దయ్యములు వ్యక్తిగతముగా, సమాజముగా, సంఘముగా, మానసికముగా, శారీరకముగా నష్టము, బాధ కలిగించగలవు. చెడు క్రియలగు వ్యభిచారము, దొంగతనములు, హత్యలు మొదలగువాటి వైపునకు ప్రేరేపించగలవు. దేవుడు దయ్యములు వెళ్ళగొట్టగలడు.

## దేవుని శక్తి వలన దయ్యములు వెళ్ళగొట్టబడుట.

మత్త 12:28 దేవుని ఆత్మవలన నేను దయ్యములను వెళ్ళగొట్టుచున్న యెడల నిశ్చయముగా దేవుని రాజ్యము వచ్చియున్నది.

మత్త 12:26 సాతాను సాతానును వెళ్ళగొట్టిన యెడల తనకుతానే విరోధముగా వేరుపడును; అట్లయితే వాని రాజ్యమేలాగు నిలుచును ? 27 నేను బయెల్జెబూలు వలన దయ్యములను వెళ్ళగొట్టుచున్న యెడల మీ కుమారులు ఎవరి వలన వాటిని వెళ్ళగొట్టుచున్నారు ?

## అపవాది వాని దూతలగు దయ్యముల అంతము

యెష 14:13 నేను ఆకాశమున కెక్కిపోయెదను దేవుని నక్షత్రములకు పైగా నా సింహాసనమును హెచ్చింతును. ఉత్తరదిక్కున నున్న సభాపర్వతము మీద కూర్చుండును. 14:14 మేఘ మండలము మీది కెక్కుదును. మహోన్నతునితో నన్ను సమానునిగా చేసికొందును అని నీవు (సాతాను) మనస్సులో అనుకొంటివి గదా ? 14:15 నీవు పాతాళమునకు నరకములో ఒక మూలకు త్రోయబడితివి. అన్నందున ప్రస్తుతము ఎఫె 2:1 ప్రకారము వాయుమండల సంబంధమైన అధిపతిగా నున్నాడు. తరువాత భూమి మీదకు, తరువాత అగ్ని గుండములోనికి క్రింది భాగములో చెప్పబడినట్లు పడవేయబడును.

ప్రక 12:9 కాగా సర్వలోకమును మోసపుచ్చుచు అపవాదియని సాతానుని పేరుగల ఆదిసర్పమైన ఆ మహాఘట సర్పము (శ్రమల మధ్య కాలమున) భూమి మీద పడద్రోయబడెను; దాని దూతలు (దయ్యములు) దానితో కూడ పడద్రోయబడిరి.

ప్రక 20:1-10వ. పెద్ద సంకెళ్లను చేతపట్టుకొని అగాధము యొక్క తాళపు చెవిగల యొక దేవదూత పరలోకము నుండి దిగి వచ్చి ఆది సర్పమును, అనగా అపవాదియు సాతాను అను ఆ ఘటసర్పమును పట్టుకొని వెయ్యి సంవత్సరములు వానిని బంధించి అగాధములో పడవేసిరి. వెయ్యి సంవత్సరములు గడిచిన తరువాత సాతాను తానున్న చెరలోనుండి విడిపింపబడును. తరువాత సాతాను భూమి నలుదిశలయందుండు జనములను, లెక్కకు సముద్రపు ఇసుకవలె ఉన్న గోగు మాగోగు అనువారిని మోసపరచి వారిని యుద్ధమునకు పోగుచేయుటకై వాడు బయలుదేరును. వారు భూమియందంతట వ్యాపించి, పరిశుద్ధుల శిబిరమును ప్రియమైన పట్టణమును ముట్టడి వేయగా పరలోకములోనుండి అగ్ని దిగివచ్చి, వారిని దహించెను. వారిని మోసపరచిన అపవాది (వాని దూతలగు దయ్యములు) అగ్ని గంధకములు గల గుండములో పడవేయబడెను. అచ్చట ఆ క్రూరమృగమును అబద్ధ ప్రవక్తయు ఉన్నారు; వారు యుగయుగములు రాత్రింబగళ్ళు బాధింపబడుదురు.

అటు తరువాత మృతులైన పాపులు బ్రతికి తీర్పు తీర్చబడి అగ్ని గుండములో వేయబడుట ప్రక 20:11-15 వచనములలో కలదు.

# లూకా సువార్త (మానవుడు) (క్రీ.శ. 57-66)
## (3+3+3+3+3+3+3+3=24అ.)

(గ్రీకులకు-సూచక క్రియలు 20, ఉపమానాలు 30 ద్వారా) (వరుస క్రమములో కార్యములు)

ధర్మశాస్త్రము నెరవేర్చిన యూదుడు, (2అ.) అభిషిక్తుడైన మెస్సియ (3-4:1-13వ.) యేసు మానవుడుగా ఈ లోకమునకు వచ్చి పరిపూర్ణుడైన మానవుడుగా జీవించాడు. కనుక లూకా సువార్తలో మనుష్య కుమారుడు వచ్చెనని, మనుష్య కుమారుడు వచ్చునని 17 పర్యాయములు, ఈ క్రింది వచనములలో వ్రాయబడి వున్నది.

లూకా సువార్త 6:5,7:34, 9:22, 9:26, 9:44, 11:30, 12:8, 12:40, 17:24, 17:30, 18:8, 19:10, 21:27, 22:22, 22:69, 24:7.

లూకా 3:23లో యేసు బోధించ మొదలుపెట్టెను అన్నందున లూకా సువార్తలో యేసు బోధలు ముఖ్యమైనవి. సువార్తల వరుస క్రమములో లూకా సువార్త మూడవది. ప్రతి మూడు అధ్యాయములు ఒక భాగముగా చేయబడుట గమనించండి.

## లూకాలోని 24 అధ్యాయములను మూడు మూడు అధ్యాయములు గల ఎనిమిది భాగములుగా విభజించితిమి.

1) 1-3అ. క్రీస్తు పుట్టుక - బాల్యము - బోధించుట కొరకు సిద్ధపాటు :-

(3అ. క్రీస్తు తల్లియైన మరియు వంశావళి).

4-6, 7-9అ. లూకా సువార్తలో ప్రభువు రెండు, మూడు సం.ల (క్రీ.శ. 28-29) గలిలయ సేవలో ప్రాణము, ఆత్మ, దేహముల మీద శక్తిగలవాడుగా 4:14-9:50 వచనములలో 14 సూచక క్రియల ద్వారా చూపించాడు.

2) 4-6అ. గలిలయలో తాను పెరిగిన నజరేతు, నివసించుచున్న కపెర్నహూములో అపాయముల మధ్య బోధ.

4:14-16 అప్పుడు యేసు, ఆత్మ బలముతో గలిలయకు తిరిగి వెళ్లెను. తరువాత ఆయన తాను పెరిగిన నజరేతునకు వచ్చెను. 4:29 ఆగ్రహముతో నిండుకొని, లేచి ఆయనను పట్టణములో నుండి వెళ్లగొట్టి, ఆయనను తలక్రిందుగా పడద్రోయవలెనని తమ పట్టణము కట్టబడిన కొండపేటు వరకు ఆయనను తీసికొనిపోయిరి. 4:31 అప్పుడాయన గలిలయలోని కపెర్నహూము పట్టణమునకు వచ్చి, విశ్రాంతి దినమున వారికి బోధించు చుండెను.

7:1 ఆయన తన మాటలన్నియు ప్రజలకు సంపూర్తిగా వినిపించిన తరువాత... అన్నందున మొదటి బోధ ముగిసినది.

3) 7-9అ. అభ్యంతరముల మధ్య గలిలయ దేశములోని ప్రతి గ్రామములో శిష్యులతో కలిసి విస్తారమైన బోధ చేసాడు.

7:23వ. నా విషయమై అభ్యంతరపడనివాడు ధన్యుడని వారికి ఉత్తరమిచ్చెను.

9:9వ. హేరోదు నేను యోహాను తలగొట్టించితిని అన్నాడు.

8:1 ఆయన దేవుని రాజ్య సువార్తను ప్రకటించుచు, ప్రతి పట్టణములోను ప్రతి గ్రామములోను సంచారము చేయుచుండగా...

9:6 వారు (శిష్యులు) బయలుదేరి అంతట సువార్త ప్రకటించుచు, స్వస్థపరచుచు గ్రామములో సంచారము చేసిరి. అపాయముల మధ్య, యేసు శిష్యులు సేవ చేశారు.

9:52-55 ఆయన యెరూషలేమునకు వెళ్లుటకు మనస్సు స్థిరపరచుకొని సమరయుల యొక్క గ్రామములో ప్రవేశించిరి గాని వారాయనను చేర్చుకొనలేదు కనుక యేసు యొర్దాను నది అవతల వైపు (పెరయ) నుండి యెరూషలేముకు వెళ్ళాడు.

4) 10-12అ.లో గలిలయ నుండి యెరూషలేముకు పెరయ మార్గమున వెళ్ళుచు బోధ.

10:38 వారు ప్రయాణమై పోవుచు ఆయన యొక గ్రామములో ప్రవేశించెను. మార్త అను స్త్రీ ఆయనను తన యింట చేర్చుకొనెను.

**5) 13-15 అ. పెరయలో ప్రాణాపాయము మధ్య బోధ :-** 13:22లో ఆయన యెరూషలేమునకు (ఆలయ ప్రతిష్ట పండుగలు) ప్రయాణమై పోవుచు (యొర్దాను నది అవతలవైపు (పెరయ)) పట్టణములలోను గ్రామములోను బోధించుచు సంచారము చేయుచుండెను. (ఆలయ ప్రతిష్ఠ పండుగ డిసెంబర్ 25న వచ్చును కనుక 13:18అ.లో క్రీ.శ. 30 జనవరి నుండి మార్చి వరకు మూడు నెలలలో యొర్దాను అద్దరిని (పెరయలో) చెప్పిన ఉపమానాలు, చేసిన బోధలు ఎక్కువగా ఉన్నవి).

13:31వ. ఆ గడియలోనే కొందరు పరిసయ్యులు వచ్చి నీవిక్కడ నుండి బయలుదేరి పొమ్ము; హేరోదు నిన్ను చంపగోరుచున్నాడని ఆయనతో చెప్పిరి. ఆయన గలిలయనుండి పెరయగుండా వెళ్ళుచు బోధించాడు.

14:1 విశ్రాంతి దినమున ఆయన భోజనము చేయుటకు పరిసయ్యుల అధికారులలో ఒకనియింటి లోనికి వెళ్లి జలోదర రోగముగల యొకని స్వస్థపరచెను. పగటి విందును

రాత్రి విందును గూర్చిన ఉపమానము, నిజమైన శిష్యత్వము గూర్చి బోధించెను. లూకా 15 అ.లో మూడు ఉపమానములు చెప్పెను.

6) 16:18అ. చివరి దినములలో చివరిసారి యెరూషలేముకు వెళ్లుచు గలిలయ, సమరయ, పెరయలో శిష్యులకు బోధ :-

17:11 ఆయన యెరూషలేమునకు ప్రయాణమైపోవుచు సమరయ గలిలయల మధ్యగా వెళ్లుచుండెను.

ఆయన యొక గ్రామములోనికి వెళ్లుచుండగా పదిమంది కుష్ఠరోగులను స్వస్థపరచెను. పరిసయ్యులకు, శిష్యులకు రెండవ రాకడ గూర్చిన ఉపమానము చెప్పాడు.

18:35 ఆయన యెరికో పట్టణములో ఒక గ్రుడ్డివానికి చూపునిచ్చాడు.

19 అ.లో జక్కయ్యను రక్షించాడు. 19:11వ. వారు ఈ మాటలు వినుచుండగా తాను యెరూషలేమునకు సమీపమున ఉండుట వలనను... 19:29లో యెరూషలేము సమీపించాడు. 19:24 అ.లో క్రీ.శ. 30 ఏప్రిల్ 1-9 మధ్య యెరూషలేములో చివరి వారములో బోధ - మరణ పునరుత్థానములు.

7) 19-21 అ.లో యెరూషలేములో చివరి వారములో చేసిన బోధ.

8) 22-24 అ. మరణ పునరుత్థానములు ఒక సూ.క్రి.

## లూకా సువార్త ప్రత్యేకత

1:1-4వ. ప్రకారము

1) యేసు చేసిన కార్యములు అన్నీ వరుసగా వ్రాయబడినవి.

2) లూకా సువార్తలో ప్రభువు రెండు, మూడు సం.లలో (క్రీ.శ. 28-29) గలిలయలో చేసిన సేవ వివరములు 4-9అ.లో కలవు.

3) యొర్దాను అద్దరిని పెరయలో చేసిన సేవ క్రీ.శ. 30 జనవరి నుండి మార్చి వరకు మూడు నెలల సేవ వివరములు లూకాలో ఎక్కువగా అనగా 13-18అ.లో కలవు. క్రీ.శ. 30 ఏప్రిల్ 1-5 మధ్య యెరూషలేములో చివరి వారములో చేసిన బోధ, మరణము రెండు 13:18 అధ్యాయములలో కలవు.

# లూకా సువార్త విభజన (3+3+3+3+3+3+3+3=24అ.)

## 20 సూచక క్రియలు 30 ఉపమానములు

1-3అ. మనుష్య కుమారుని సిద్ధపాటు - జనన బాల్యములు

1అ. బాప్తిస్మమిచ్చు యోహాను. 2అ. క్రీస్తు పుట్టుక - బాల్యము. 3అ. క్రీస్తు తల్లి మరియ వంశావళి. 7 సూ.క్రి. 5 ఉప.

4-9అ. గలిలయ సేవ.

4-6అ. గలిలయ సేవ (పెరిగిన నజరేతు, నివసించుచున్న కపెర్నహూము) శిష్యులను అపొస్తలులుగా ఏర్పరచుట.

4అ. శోధనలో జయము - నివసించుచున్న కపెర్నహూములో, పెరిగిన నజరేతులో త్రుణీకరించబడి, సేవ చేయుట.

5అ. ముగ్గురు శిష్యులను పిలచుట - శిష్యులు వెంబడించుట - గలిలయ సముద్రము చుట్టు సేవ చేయుట.

6అ. పదునెండుగురు శిష్యులను అపొస్తలుల నేర్పరచుట - బోధించుట.

7-9అ. గలిలయలోని గ్రామములన్నిటిలో సేవ - శిష్యులను సిద్ధపరచి, సేవకు పంపుట - రూపాంతరము చెందుట.

7అ. స్వస్థపరచుట - విధవరాలి కుమారుని బ్రతికించుట.

8అ. గలిలయ సముద్రము చుట్టు గ్రామములన్నిటిలో బోధించి స్వస్థపరచుట - గదరకు వెళ్ళుట.

9అ. పన్నెండుగురు అపొస్తలులను సేవకు పంపుట - రూపాంతరము పొందుట.

10-12అ. యూదయ, యెరూషలేములో సేవ - శాస్త్రులకు బోధ. 70 మంది శిష్యులను సేవకు పంపుట. 1 సూ.క్రి. 5 ఉప.

10అ. డెబ్బది మందిని సేవకు పంపుట - మంచి సమరయుడు, బేతనియలో మరియ ఇంట యేసు.

11అ. ప్రార్థన ప్రాముఖ్యత ధర్మశాస్త్ర ఉపదేశకులకు పరిసయ్యులకు వర్తమానము.

12అ. శాస్త్రులు, పరిసయ్యులను గూర్చిన బోధ - భూసంబంధమైన వాటిని గూర్చిన చింత.

13-18అ. పెరయ చుట్టు సేవ.

13-15అ. పెరయలో సేవ - పరిసయ్యులకు దేవుని రాజ్యమును గూర్చిన ఉపమానములు. 2 సూ.క్రి. - 9 ఉప.

13 అ. ఉపమానములు - సబ్బాతు దినమున స్వస్థత.

14 అ. పరిసయ్యుని ఇంట భోజనము - నిజమైన శిష్యత్వము - ఉపమానములు.

15 అ. తప్పిపోయిన గొర్రె, నాణెము, కుమారుల ఉపమానము.

16-18అ. యెరూషలేమునకు ప్రయాణమైపోవుచు సమరయ గలిలయల మధ్యలోను, పెరయలోను సేవ - దేవుని రాజ్యమును గూర్చిన బోధ. 2 సూ.క్రి. - 5 ఉప.

16 అ. అన్యాయస్థుడైన గృహ నిర్వాహకుడు - లాజరు, ధనవంతుడు.

17 అ. దేవుని రాజ్య విషయాలను గూర్చిన బోధ. పదిమంది కుష్ఠ రోగుల స్వస్థత.

18 అ. ప్రార్థన - దేవునికి సమస్తము సాధ్యము.

19-21 అ. యెరూషలేములో సేవ - రాజ్యమును గూర్చిన బోధ. 3 ఉపమానములు

20 అ. దేవాలయములో బోధ.

21 అ. ఒలీవ కొండపై శ్రమలు - మహాశ్రమలను గూర్చిన బోధ.

22-24 అ. యెరూషలేములో క్రీస్తు మరణ పునరుత్థానము - ఆరోహణము 1 సూ.క్రి.

22-23అ. యేసు త్రుణీకరించబడుట - మరణము.

24 అ. క్రీస్తు పనరుత్థానము.

# లూకా సువార్త విభజనలో 20 సూచక క్రియలు

## (3+3+3+3+3+3+3+3=24అ.)

1. జనన, బాల్య, బాప్తీస్మములు. 1-3 అ.

2. గలిలయ సేవ (మొదటి సేవ యాత్ర) - శిష్యులను పిలిచి అపొస్తలులుగా ఏర్పరచుట. 4-6 అ.

1) అపవిత్రాత్మ పట్టినవాడు 4:33-37వ.
2) పేతురు అత్తర స్వస్థత 4:38-39 వ.
3) విస్తారమైన చేపల రాసి 5:1-11వ.
4) కుష్ఠరోగిని బాగుచేయుట 5:12-15వ.
5) పక్షవాయువు గలవాడు 5:17-26వ.
6) ఊచచెయ్యి గలవాడు. 6:6-11వ.
7) శతాధిపతి దాసుడు 7:1-10వ.
8) విధవరాలి కుమారుడు బ్రతుకుట. 7:11-17వ.
9) గాలిని, నీటిని గద్దించి నిమ్మలము చేయుట. 8:22-25వ.
10) గదరేనీయుల దేశస్థుల స్వస్థత 8:26-39వ.
11) రక్తస్రావ రోగి 8:46-48వ.
12) అధికారి కుమార్తె 8:41-56వ.
13) 5000 మందికి భోజనము 9:1-17వ.
14) చంద్రరోగి బాగగుట. 9:37-42వ.

**4. యూదయ, యెరూషలేములో సేవ -** డెబ్బది మందిని నియమించి పంపుట - శాస్త్రులకు బోధ. 10అ.

15) గ్రుడ్డివాడు స్వస్థత 11:22-28వ.

5. పెరయ సేవ - దేవుని రాజ్య బోధ. 13-15 అ.

16) దెయ్యము పట్టిన స్త్రీ స్వస్థత 13:10-17వ.
17) జలోదర రోగి స్వస్థత 14:1-6వ.

6. పెరయలో ప్రతి గ్రామములో సేవ - దేవుని రాజ్యమును గూర్చి శిష్యులకు ఉపమానములు. 16-18అ.

18) పది మంది కుష్ఠ రోగులను బాగు చేయుట. 17:11-19వ.

# యోహాను సువార్త – (4+4+4+4+1+4 = 21అ.)

## అంశము : క్రీస్తు దైవత్వము

యోహాను సువార్తలో 1-12అ. యేసు లోకానికి చేసిన సేవ 13-21అ.లో శిష్యులకు చేసిన సేవ ముఖ్యముగా యెరూషలేములో క్రీ.శ. 27,28,29,30 సం॥ చేసిన సేవ వివరములు కలవు. ఈ సువార్తలో ఉపమానాలు లేవు. కొన్ని సాదృశ్యములు మాత్రము కలవు. యేసు చేసిన 35 సూచక క్రియలలో ఏడు, పునరుత్థానుడైన పిదప ఒకటి మొత్తముగా ఎనిమిది ఈ సువార్తలో కలవు.

యోహాను సువార్త విభజన (4+4+4+4+1+4=21అ.) ఈ సువార్తలో సువార్తల వరుస క్రమము నాలుగవది. ఈ సువార్తలో నాలుగు, అధ్యాయాలు ఒక భాగముగా చూతుము.

1-4 అ. ఆటంకములు లేని కాలమున ప్రజలకు వ్యక్తిగత సేవ.

1 అ. అంశము :- నిత్యత్వము నుండి యేసు దేవుడే

2 అ. అంశము :- కానాలో వివాహము - దేవుని మందిరము.

3 అ. అంశము :- యూదుల అధికారియైన నికోదేము రక్షణ.

4 అ. అంశము :- సమరయుల రక్షణ - నిజమైన ఆరాధన - ప్రధాని కుమారుని స్వస్థపరచుట.

5-8 అ. అంశము :- ఆటంకముల మధ్య అనేకుల మధ్య సేవ.

5 అ. అంశము :- దయనీయమైన స్థితిలో నున్న వానికి సహాయము.

6 అ. అంశము :- ప్రశ్నలు వాటి జవాబులు. ఐదువేల మందికి ఆహారము పెట్టుట. 16-24వ. నీటిపై నడుచుట.

7 అ. అంశము :- పర్ణశాలల పండుగలో ప్రభువు. పండుగ తరువాత ప్రజల అధికారులు ప్రభువును పట్టుకొన తలచుట.

8 అ. అంశము :- వ్యభిచారము వలన పట్టబడిన స్త్రీని విడిపించుట.

9-12 అ. ఆటంకముల మధ్య అనేకులకు అనగా సమూహముల మధ్య సేవ.

9 అ. అంశము :- పుట్టు గ్రుడ్డియైన మనుష్యుడు చూపుపొందుట.

10 అ. అంశము :- యెరూషలేములో గొఱ్ఱెలు – మంచి కాపరిని గూర్చిన సాదృశ్యము. ఆలయ ప్రతిష్ఠిత పండుగ.

11 అ. అంశము :- లాజరును బ్రతికించుట అను సూచక క్రియ.

12 అ. అంశము :- మరియ ఆరాధన లోకమునకు ప్రభువు బోధించిన చివరి బోధ.

13-16 అ. అంశము :- శిష్యులను సిద్ధపరచుటకు మేడ గదిలో / ఒలీవల కొండ మార్గమున చివరి రోజు సంభాషణలు.

13అ. పాదములు కడుగుట.

14అ. హృదయములో కలవరము.

15అ. నోటితో సాక్షము - ఫలము.

16అ. తలంపు-అభ్యంతరము.

17అ. అంశము :- శిష్యుల కొరకు లోకము కొరకు అందరి కొరకు ప్రార్థన.

18-21అ. సిలువ వేయబడుట :- పునరుత్థానము- ప్రత్యేకముగా శిష్యులను స్థిరపరచుట.

18-19వ అధ్యాయము. సిలువ - సమాధి.

20 అ. అంశము :- సమాధి నుండి లేచి శిష్యులతో వున్న ప్రభువు.

21 అ. అంశము :- శిష్యులను స్థిరపరచిన ప్రభువు.

ఈ గ్రంథము 32 సంభాషణలుగా వ్రాయబడినది. (అందులో నున్న 8 సూచక క్రియలలోను సంభాషణ ఉన్నది)

1-11 అ.లో క్రీస్తు దైవత్వమును వివరించు 12 ముఖ్య సంభాషణలు కలవు.

1) 1:1-36వ. వాక్యమైన దేవుడు - యోహాను సంభాషణ.

2) 1:37-51వ. అయిదుగురు శిష్యులను పిలుచుట.

(2:1-11). నీటిని ద్రాక్షారసముగా మార్చుట (సూ. క్రి. 1)

3) 2:12-25వ. దేవాలయ శుద్ధి.

4) 3:1-21వ. నికోదేము - క్రొత్త జన్మ.

5) 4:4-46వ. సమరయ స్త్రీ - లోక రక్షకుడు.

(4:46-54) ప్రధాని కుమారుని స్వస్థపరచుట. (సూ.క్రి. 2). (5:1-18) 38 యేండ్ల వాని స్వస్థత (సూ.క్రి. 3)

6) 5:16-47వ. జీవ పునరుత్థానము

(6:1-15) (అయిదు వేల మందికి ఆహారము పెట్టుట. (సూ.క్రి. 4)

(6:16-21) నీటిపై నడుచుట (సూ.క్రి. 5)

7) 6:22-72వ. జీవాహారము. 8) 7అ. జీవజలము 9) 8అ. జీవపు వెలుగు.

10) 9 అ. కన్నులకు వెలుగు. పుట్టు గ్రుడ్డివాని కన్నులు తెరచుట. (సూ.క్రి. 6)

11) 10అ. గొర్రెలకు సమృద్ధి జీవము - మంచి కాపరి.

12) 11అ. పునరుత్థానమైన క్రీస్తు - (సూ.క్రి. 7) లాజరు బ్రతుకుట - మహాసభవారు లాజరును చంప ప్రయత్నించుట.

12-21 అ.లో శిష్యులతో చేసిన పదకొండు సంభాషణల అంశములు :

13) 12:1-11వ. మరియ ఆరాధన.

14) 12:12-19వ. యెరూషలేము ప్రవేశము

15) 12:20-52వ. భూమి మీద నుండి పైకి ఎత్తబడి ప్రజలను ఆకర్షించు క్రీస్తు.

16) 13 అ. పాదములు (సేవకుడు 13:14)

17) 14 అ. హృదయము (1వ.)

18) (15అ. పెదవులు (ద్రాక్షావల్లి 15:27)

19) 16అ. మనసు (16:13)

20) 17అ. ప్రధాన యాజకుని గొప్ప ప్రార్థన.

21) 18 అ. యెరూషలేములో తీర్పు.

22) 19అ. మరణము.

23) 20అ. యేసు పునరుత్థానుడగుట.

24) 21అ. గలిలయలో శిష్యులకు ప్రత్యక్షమగుట.

విస్తారమైన చేపల రాసి 21:1-11వ. (సూ.క్రి. 8)

మొత్తముగా 24+8 (సూచక క్రియలు) = 32 సంభాషణలు యోహాను సువార్తలో కలవు. అందరు క్రీస్తు శరీరధారియైన దేవుడని యెరిగి, ఆయనను విశ్వసించి, నిత్యజీవమునకు వారసులగుటయే ఈ గ్రంథ ప్రాముఖ్యత.

# యోహాను సువార్తలో క్రీ.శ. 27, 28, 29, 30 సం. ఆధారముగా ప్రభువు చేసిన సేవ ఆధారముగా విభజన – 8 సూచక క్రియలు (2+2+2+4+2+2+2+1+2+2 = 21అ.)

**1) క్రీ.శ. 27. యూదయలో (1అ. – శిష్యులను పిలుచుట. గలిలయలో (1 సూ.క్రి.) నీటిని ద్రాక్షారసముగా మార్చుట. (2:1–11).**

యూదయలో 2:13–25వ. – ఆలయ ప్రక్షాళన. (క్రీ.శ. 27 ఏప్రిల్ మొదటివారము) 1–2 అ.

2) క్రీ.శ. 28. 3 అ. – యూదుల బోధకుడు నీకొదేముకు బోధ; 4అ. – సమరయలో స్త్రీతో మాటలు.

(2 సూ.క్రి.) ప్రధాని కుమారుని స్వస్థపరచుట. (4:46–54) క్రీ.శ. 28 ఏప్రిల్ మొదటి వారము 3–4 అ.

క్రీ.శ. 28 ఏప్రిల్, 5 అ. – బెతేస్థ కోనేరు, (3 సూ.క్రి.) 38 యేండ్ల వాని స్వస్థత (5:1–18) 5–6 అ.

6 అ. – గలిలయలో జన సమూహములకు దైవత్వ నిరూపణ (22–65వ.)

(4 సూ.క్రి.) అయిదు వేల మందికి ఆహారము పెట్టుట (6:1–14), (5 సూ.క్రి.) నీటిపై నడుచుట (6:16–23).

4ఎ) క్రీ.శ. 29 అక్టోబర్ – డిసెంబర్.

**ఎ) యెరూషలేములో బోధ –**

7 అ. – పర్ణశాలల పండుగ – జీవాహారము. 8 అ.లో లోకమునకు వెలుగు.

9అ. – కన్నులకు వెలుగు – పుట్టు గ్రుడ్డివాని కన్నులు తెరచుట. క్రీ.శ. 29 డిసెంబర్. 10అ. మంచి కాపరి.

శిష్యుల మధ్య ప్రేమతో సేవ :

30 జనవరి – మార్చి, 11అ. లాజరు మృతులలో నుండి లేచుట, (7 సూ.క్రి.) లాజరు బ్రతుకుట. 11 అ.

ఏప్రిల్ 1, 12 అ. – అత్తరు పూయుట, వెలుగు 46వ. 11–12 అ.

**బి) మేడగదిలో బోధించిన అంశములు :-**

13అ. - పాదాలు కడుగబడుట, 14 అ. - హృదయములో కలవరము లేకుండుట.

సి) ఒలీవల కొండమార్గములో బోధించిన అంశములు 15 అ. - పెదవులు, 16అ. - మనసు. 15-16 అ.

డి) 17 అ. - ప్రేమతో ప్రార్థన

ఇ) ఏప్రిల్ - 7, యెరూషలేములో తీర్పు (18 అ.), మరణము (19 అ.)

ఎఫ్) ఏప్రిల్ 9 - పునరుత్థానము (20 అ.), గలిలయలో శిష్యులకు ప్రత్యక్షమగుట (21 అ.)

(8 సూ.క్రి.) విస్తారమైన చేపల రాసి 21:1-11వ. 20-21 అ.

గమనిక :- 1-2 సూ.క్రి. ప్రభువు దేహ (వెల్లి), ప్రాణ (వెళ్ళకుండ) అక్కరలు తీర్చాడు. 3-4-5 సూ.క్రి. శరీర ఆరోగ్య, ఆహార భద్రతలను గూర్చినవి.

6-7 సూ.క్రి. దేహము (కన్నులు), ప్రాణము గూర్చినవి.

## యోహాను సువార్త – అనేకులు ఆయన యందు విశ్వాసముంచిరి

1. 1:12 తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచిన వారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను.
2. 2:11 గలిలయలోని కానాలో, యేసు ఈ మొదటి సూచక క్రియను చేసి తన మహిమను బయలుపరచెను. అందువలన ఆయన శిష్యులు ఆయన యందు విశ్వాసముంచిరి.
3. 2:23 ఆయన పస్కా పండుగ సమయమున యెరూషలేములో ఉండగా, ఆ పండుగలో అనేకులు ఆయన చేసిన సూచక క్రియలను చూచి ఆయన నామమందు విశ్వాసముంచిరి.
4. 4:39 నేను చేసినవన్నియు నాతో చెప్పెనని సాక్ష్యమిచ్చిన స్త్రీ యొక్క మాటను బట్టి ఆ ఊరిలోని సమరయులలో అనేకులు ఆయనయందు విశ్వాసముంచిరి.
5. 8:30 ఆయన యీ సంగతులు మాటలాడుచుండగా అనేకులాయన యందు విశ్వాసముంచిరి.

6. 10:42 అక్కడ అనేకులు ఆయన యందు విశ్వాసముంచిరి.
7. 11:45 మరియ యొద్దకు వచ్చిన ఆయన చేసిన కార్యమును చూచిన యూదులలో అనేకులు ఆయనయందు విశ్వాసముంచిరి.
8. 11:48 మనమాయనను ఈలాగు చూచుచు ఊరకుండిన యెడల అందరు ఆయనయందు విశ్వాసముంచెదరు;
9. 12:10 అతనిని బట్టి యూదులలో అనేకులు తమ వారిని విడిచి యేసునందు విశ్వాసముంచిరి.
10. 12:42 అయినను అధికారులలో కూడ అనేకులు ఆయనయందు విశ్వాసముంచిరి గాని, సమాజములో నుండి వెలివేయబడుదుమేమోయని పరిసయ్యులకు భయపడి వారు ఒప్పుకొనలేదు.
11. 20:29 యేసు నీవు నన్ను చూచి నమ్మితివి, చూడక నమ్మినవారు ధన్యులని అతనితో చెప్పెను.

# నాలుగు సువార్తలలో యేసుక్రీస్తు సేవా విషయముల వివరము

| వ.సం | నాలుగు సువార్తలలో యేసు క్రీస్తు సేవ. | మత్తయి | మార్కు | లూకా | యోహాను |
|---|---|---|---|---|---|
| I | జననము - బాల్యము. | 1-2అ. | 1అ. | 1-2అ. | |
| II | బాప్తీస్మము - పనిలో ప్రవేశింప సిద్ధపడుట. (క్రీ.శ.27) | 3-4అ. | 1అ. | 3-4అ. | 1అ. |
| III | యూదయ - గలిలయ - సమరయ దేశపు పరిచర్య. (1 సం.-క్రీ.శ.27) | | | | 1-4అ. |
| IV | గలిలయలో సేవ. (2 సం.-క్రీ.శ.28-29) - గలిలయలో ఆరు సేవ యాత్రలు. | 5-18అ. | 1-8అ. | 4-9అ. | |
| V | పెరయలో సేవ (క్రీ.శ.30 జనవరి-మార్చి.) | 19-20అ. | 10అ. | 10-18అ. | |
| VI | శ్రమలవార చరిత్ర. యెరూషలేములో శ్రమ,మరణ,పునరుత్థానములు (క్రీ.శ.30 ఏప్రిల్ 1-9). | 21-28అ. | 11-16అ. | 19-24అ. | 12-21అ. |

| వ.సం | సేవా విషయముల వివరము. | స్థలము | కాలము | మత్తయి | మార్కు | లూకా | యోహాను |
|---|---|---|---|---|---|---|---|
| | I. జననము - బాల్యము. | | | | | | |
| 1 | వాక్యమైన యేసు | | | | | | 1:1-18 |
| 2 | యోహాను జననము, యేసు జననము గూర్చిన ప్రకటన. | నజరేతు | | | | 1:1-38 | |
| 3 | మరియ ఎలిజబతులు దేవుని స్తుతించుట. | | | | | 1:39-56 | |
| 4 | యోహాను జననము. | | | | | 1:57-80 | |
| 5 | యేసు క్రీస్తు వంశావళి - జననము. –పేరు పెట్టుట - సున్నతి.. | | క్రీ.పూ.5 | 1:1-25 | | 2:1-39 / 3:23-38 | |
| 6 | జ్ఞానుల రాక, యేసు జననమును గూర్చి హేరోదు కలవరము. | బేత్లేహేము | | 2:1-23. | | | |
| 7 | యేసు పన్నెండేళ్లకు పస్కాకు వెళ్ళుట.. | యెరూషలేము | క్రీ.శ.8 | | | 2:40-52 | |
| | II. పనిలో ప్రవేశింప సిద్ధపడుట. | | | | | | |
| 8 | యేసు బాప్తీస్మము. | యొర్దాను | క్రీ.శ.27 | 3:1-17 | 1:1-15 | 3:1-22 | |
| | యోహాను యేసును గూర్చి సాక్షమిచ్చుట | | | | | | 1:19-28 |
| 9 | యేసుకు ఐదుగురిని శిష్యులుగా చేసుకొనుట. | యొర్దాను | | | | | 1:29-51 |
| 10 | మొదటి సూచక క్రియ - నీళ్ళు ద్రాక్షా రసమగుట.*1 | కానా | | | | | 2:1-12 |
| | III. యూదయ దేశపు పరిచర్య. | | క్రీ.శ.27 | | | | |
| 11 | పండుగలో ఆలయమును శుభ్రపరచుట. | యెరూషలేము | | | | | 2:13-25 |
| 12 | నికోదేముతో సంభాషన. | | | | | | 3:1-36 |
| 13 | సమరయలోని సేవ - సమరయ స్త్రీని రక్షించుట. | | క్రీ.శ.27 | | | | 4:1-42 |

| వ.స | విషయము | స్థలము | కాల | మత్తయి | మార్కు | లూకా | యోహాను |
|---|---|---|---|---|---|---|---|
| | IIII. గలిలయ చర్య. (2 సం.-28-29) – A. గలిలయలో మొదటి సేవ యాత్ర | | క్రీ.శ.28 | | | | |
| 14a | యేసు శోధన. | | క్రీ.శ.27 | 4:1-17 | 1:1-15 | 4:1-13 | |
| 14 | ప్రధాని కుమారుని స్వస్థ పరచుట.*2. విత్తనములు చల్లి నిద్రించుట # 28. | | | | | 4:14-30 | 4:43-54 |
| 15 | అద్భుత రీతిగా చేపలు పట్టించుట*5 - నలుగురు శిషులను సేవకు పిలచుట | కపెర్న | 28 | 4:18-25 | 1:16-20 | 5:1-11 | |
| 16 | విశ్రాంతి దినమున అవిత్రాత్మ పట్టినవాడు*3, సీమోను అత్త *4 | కపెర్న | 28 | 8:14-17 | 1:21-34 | 4:31-44 | |
| 17 | మొదటి సువార్త ప్రకటన - కుష్టు రోగిని స్వస్థ పరచుట*6. | గలిలయ | 28 | 8:1-4 | 1:40-45 | 5:12-16 | |
| 18 | 38 సంవత్సరముల రోగిని స్వస్థ పరచుట*8 (రెండవ పస్క). | యెరూష | 28 | | | | 5:1-47 |
| 19 | పక్ష వాయువు రోగిని స్వస్థ పరచుట*7. | కపెర్న | 28 | 9:1-8 | 2:1-12 | 5:17-26 | |
| 20 | నన్ను వెంబడించుమని మత్తయిని పిలచుట - పారంపర్యాలు.# 4,5. | కపెర్న | 28 | 9:9-17 | 2:13-28 | 5:27-39 | |
| 21 | విశ్రాంతి దినమున వూచ చెయ్యిగల వానిని స్వస్థ పరచుట*9. # 8. | కపెర్న | 28 | 12:1-14 | 3:1-6 | 6:1-11 | |
| 22 | సముద్ర తీరమున స్వస్థతలు-12గురు అపోస్తలుల నేర్పరచుట. | కపెర్న | 28 | 12:15-21/10:1-4 | 3:7-19 | | |
| 23 | కొండమీద ప్రసంగములు.#30 | హట్టిన్ కొండ | 28 | 5-7అ. | | 6:20-49 | |
| | B. గలిలయలో రెండవ సేవా యాత్ర. | | 28 | | | | |
| 24 | శాతాదిపతి దాసుని స్వస్త పరచుట*10. | కపెర్న | 28 | 8:5-13 | | 7:1-10 | |
| 25 | విధవరాలి ఒకే కుమారుని స్వస్త పరచుట*11. | నాయీను | 28 | | | 7:11-17 | |
| 26 | యోహాను శిష్యుల ప్రశ్న కుజవాబు-పట్టణములగద్దించుట-ప్రజల పిలుచుట | గలిలయ | 28 | 11:1-30 | | 7:18-35 | |
| 27 | పాపాత్మురాలగు స్త్రీ, ఇతర స్త్రీల పరిచర్య. అప్పిచ్చువాడు,ఋణస్తులు #31. | గలిలయ | 28 | | | 7:36-8:3 | |
| 28 | ఇద్దరు గ్రుడ్డివారి స్వస్థత*17 / దయ్యము పట్టిన మూగ వాని స్వస్థత*18. | గలిలయ | 28 | 9:27-38 | | | |
| 30 | మతి తప్పి దయ్యము పట్టినవాడు*12- సూచకక్రియను అడుగుట.#6,7. | గలిలయ | 28 | 12:22-50 | 3:20-35 | 11:14-26 | |
| 30 | దేవుని రాజ్యమును గూర్చిన ఉపమానములు. #9-16. | కపెర్న | 28 | 13:1-52 | 4:1-34 | 8:1-21 | |
| 31 | గలిలయ సముద్రము - తుఫానును నిమ్మళించుట*13. | | 28 | 8:18-27 | 4:35-41 | 8:22-25 | |
| 32 | సేన దయ్యము పట్టిన వానిని స్వస్త పరచుట*14. | గెరాసీను | 28 | 8:28-34. | 5:1-20 | 8:26-39 | |

| వ.సం. | విషయము | స్థలము | కాలము | మత్తయి | మార్కు | లూకా | యోహాను |
|---|---|---|---|---|---|---|---|
| | C. గలిలయలో మూడవ సేవా యాత్ర. | | 29 | | | | |
| 33 | రక్త స్రావరోగిని, యాయీరు కుమార్తెను స్వస్థ పరచుట**15,16. | కపెర్న | 28 | 9:18-26 | 5:21-43 | 8:40-56 | |
| 35 | నజరేతులో తిరస్కరించబడి, పన్నెండు మందిని బోధింప పంపుట. | నజరేతు | 29 | 13:53-58/ 10:5-42 | 6:1-13 | 9:1-6 | |
| 36 | బాప్తీస్మ మిచ్చు యోహాను మరణము. | | 29 | 14:1-12 | 6:14-29 | 9:7-9 | |
| 37 | పన్నెండుగురు తిరిగి వచ్చుటఐదువేలమందికి ఆహారము పెట్టుట*19. | గలిలయ | 29 | 14:13-21 | 6:30-44 | 9:10-17 | 6:1-15 |
| 38 | సముద్రముపై నడిచి వెల్లుట*20. | గలిలయ | 29 | 14:22-33 | 6:45-52 | | 6:16-21 |
| 39 | సమాజములో జీవాహారమును గూర్చి బోధించుట (మూడవ పస్కా). | కపెర్న | 29 | | | | 6:22-71 |
| | D. గలిలయలో నాల్గవ సేవాయాత్ర. (గలిలయచుట్టు బోధించుట0/E. | | | | | | |
| 40 | గేన్నేసరతులో అద్భుతములు చేయుట. | | 29 | 14:34-36 | 6:53-56 | | |
| 41 | కడుగని చేతులతో భుజించుట. | | 29 | 15:1-20 | 7:1-23 | | |
| 42 | కనాను దేశ స్త్రీ కుమార్తెను బాగు చేయుట*21. | ఫెనికయ | 29 | 15:21-28 | 7:24-30 | | |
| 43 | చెవిటి, నత్తి వానిని బాగు చేయుట*22. | దెకపోలి | 29 | 15:29-31 | 7:31-37 | | |
| | E. గలిలయలో ఐదవ సేవా యాత్ర. | | 29 | | | | |
| 44 | నాలుగు వేల మందికి ఆహారము పెట్టుట*23. | దెకపొలి | 29 | 15:32-39 | 8:1-10 | | |
| 45 | పరిసయ్యులు సూచక క్రియ కోరుట-పులిపిండి. గ్రుడ్డి వానికి దృష్టి*24. | | 29 | 16:1-12 | 8:11-26 | | |
| 47 | పేతురు చేసిన ఒప్పుదల | కైసరయ | 29 | 16:13-20 | 8:27-30 | 9:18-21 | |
| 48 | శ్రమలు మరణ పునరుత్తానములు - శిష్యులు శ్రమపడవలెనని చెప్పుట. | ఫిలిప్పి | 29 | 16;21-28 | 8:31-38 | 9:22-27 | |
| | F. గలిలయలో ఆరవ సేవా యాత్ర. (చివరి గలిలయ యాత్ర) | | 29 | | | | |
| 49 | రూపాంతరము పొందుట. | కొండ | 29 | 17:1-13 | 9:1-13 | 9:23-27 | |
| 50 | మూర్చ దయ్యము పట్టినవాడు స్వస్థపరచుట*25. | కొండ క్రింద | 29 | 17:14-21 | 9:14-29 | 9:37-43 | |
| 51 | మరణమును గూర్చి రెండవసారి చెప్పుట. చేప నోటిలో రూక* 26. | కపెర్న | 29 | 17:22-27 | 9:30-32 | 9:43-45 | |
| 53 | వినయము, కలహము, తీర్పును గూర్చిన బోధ. # 18. | కపెర్న | 29 | 18:1-35 | 9:33-50 | 9:46-50 | |

# శ్రమల వార చరిత్ర.

**శని వారము**
యోహా 12:1
యేసు తాను మృతులలో నుండి లేపిన లాజరు ఉన్న బేతనియకు పస్కా పండుగకు ఆరు దినములు ముందు వచ్చెను. అక్కడ వారు ఆయనకు విందు చేసిరి.

**ఆది వారము**
యోహా 12:12-13
ఆ పండుగకు వచ్చిన బహు జనులు యేసు యెరూషలే మునకు వచ్చు చున్నాడని విని ఖర్జూర మట్టలు పట్టుకొని ఆయనను ఎదుర్కొని జయము, ప్రభువు పేరట వచ్చుచున్న రాజు స్తుతింప బడును గాకని కేకలు వేసిరి.

**సోమ వారము** మత్త21:10వ.
ఆయనయెరూషలేములోకివచ్చినప్పుడుపట్టణ మంత ఈయన ఎవరోఅని కలవర పడెను 12,13 యేసు దేవాలయములో ప్రవేశించి క్రయ విక్రయములు చేయు వారినందరిని వెళ్ల గొట్టి, రూకలు మార్చు వారి బల్లలను గువ్వలమ్ము వారి పీఠము లను పడద్రోసి నా మందిరము ప్రార్ధన మందిర మనబడును.

**మంగళ వారము**
మత్త 21:18 ఉదయమందు పట్టణ మునకు మరల వెల్లు చుండగా ఆయన ఆకలిగొని.... అంజూరపు చెట్టు ఎంతత్వరగా ఎండిపోయెను...ఆయన దేవాలయము లోనికి వచ్చి బోధించు చుండగా ప్రధానయాజకులు ప్రజల పెద్దలు ఏ అధికారమువలన నీవు ఈ కార్యములు చేయు చున్నావు? ఈ అధికారమెవడు నీకిచ్చెనని అడుగగా


**బుధ వారము.**
యూదా క్రీస్తును అప్పగింప ఒప్పు కొనుట. మార్కు 14:10-16వ.

**గురు వారము**
లూకా 22:7-9వ.
పస్కా పశువును వధింప వలసిన పులి యని రొట్టెల దినము రాగా8యేసు మనము భుజించుటకై పస్కా మన కొరకు సిద్ధ పరచుడని వారిని పంపెను. 9 వారు మేమెక్కడ సిద్ధపరచ గోరు చున్నా వని ఆయనను అడుగగా..

**శుక్ర వారము**—క్రీ.శ.30 ఏప్రెల్ 7
సిలువ వేయబడుట-సమాధి

**శని వారము**—
విశ్రాంతి దినము-
సమాధిలో

**ఆదివారము**- పునరుత్థానము - క్రీ.శ.30 ఏప్రెల్ 9



| వ.సం. | విషయము | స్థలము | కాలము | మత్తయి | మార్కు | లూకా | యోహాను |
|---|---|---|---|---|---|---|---|
| 54 | పర్ణ శాలల పండుగ - జీవ జలము, జీవపు వెలుగు. | యెరూష | 29 | | | | 7,8అ. |
| 55 | సమరయులు క్రీస్తును నిరాకరించుట-క్రీస్తును వెంబడింప కోరిన ముగ్గురు | | 29 | | | 9:51-62 | |
| | IV. పెరయలో సేవ (క్రీ.శ.30) | | | | | 10-18అ. | |
| 56 | డెబ్బది మందిని పంపుట. #32 | పెరయ | క్రీ.శ.30 | | | 10:1-24 | |
| 57 | ముఖ్యమైన ప్రశ్న - మంచి సమరయుడు. #33. | పెరయ | 30 | | | 10:25-37 | |
| 58 | ఆలయ ప్రతిష్ట పండుగ. | బేతనియ | 30 | | | 10:38-42 | |
| 59 | ప్రార్థన - అర్థ రాత్రి వేళ వచ్చిన స్నేహితుడు.# 34. | పెరయ | 30 | | | 11:1-13 | |
| 60 | పరిసయ్యున ఇంట విందు. | పెరయ | 30 | | | 11:37-54 | |
| 61 | వెర్రివాడగు ధనవంతుడు.# 35. కాకులు, పువ్వులు, గడ్డి # 36. | పెరయ | 30 | | | 12:1-34 | |
| 62 | పెండ్లి విందు - మెలుకువగా ఉండుటను గూర్చిన బోధ.#37 | పేరయ | క్రీ.శ.30 | | | 12:35-59 | |
| 63 | అందరికి మారుమనసు – ఫలించని అంజురపు చెట్టు.#38. | పెరయ | 30 | | | 13:1-9 | |
| 64 | దయ్యము పట్టిన స్త్రీ స్వస్థత*30 | పెరయ | 30 | | | 13:10-17 | |
| 65 | ఆవగింజ, పులిసిన పిండి ఉపమానము. | పెరయ | 30 | | | 13:18-21 | |
| 66 | ఇరుకు ద్వారమును గూర్చిన బోధ. | పెరయ | 30 | | | 13:22-30. | |
| 67 | యెరూషలేము నాశనమును గూర్చి మొదటి సారి బోధ. | పెరయ | 30 | | | 13:31-35. | |
| 68 | విందును గూర్చిన ఉపమానము # 39,40, జలోదర రోగి స్వస్థత*31. | పెరయ | 30 | | | 14:1-24 | |
| 69 | శిష్యత్వమును గూర్చిన బోధ | పెరయ | 30 | | | 14:25-35 | |
| 70 | తప్పి పోయిన గొర్రె, నాణెము, కుమారులు.#41,42,43 | పెరయ | 30 | 18:11-13 | | 15:1-32 | |
| 71 | అన్యాయస్థుడైన గృహ నిర్వాహకుడు #44 - ధనవంతుడు,లాజారు. | పెరయ | 30 | | | 16:1-13 | |
| 72 | వివాహమును గూర్చిన బోధ. | పెరయ | 30 | 19:1-12 | 10:1-12 | 16:14-18 | |
| 73 | ధనవంతుడు - లాజారు. | పెరయ | 30 | | | 16:19-31 | |


| వ.సం. | విషయము | స్థలము | కాలము | మత్తయి | మార్కు | లూకా | యోహాను |
|---|---|---|---|---|---|---|---|
| 74 | విశ్వాసము, వినయమును గూర్చిన బోధ.#45. | పెరయ | 30 | | | 17:1-10 | |
| 75 | పది మంది కుష్టు రోగులు*27 | పెరయ | 30 | | | 17:11-19 | |
| 76 | దేవుని రాజ్యము వచ్చుట | పెరయ | 30 | | | 17:20-37. | |
| 77 | పట్టుదలతో ప్రార్ధన-విధవరాలు, అన్యాయస్తుడైన న్యాయాధిపతి#46,47. | పెరయ | 30 | | | 18:1-14 | |
| 78 | చిన్న పిల్లలను దీవించుట. | పెరయ | 30 | 19:13-15 | 10:13-16 | 18:15-17 | |
| 79 | ధనవంతుడైన యవనుడు | పెరయ | 30 | 19:16-20 | 10:17-27 | 18:18-27 | |
| 80 | యేసును సేవించుట,యేసు శ్రమలు మరణమును గూర్చి మూడవ సారి | పెరయ | 30 | 19:27-30 | 10:28-31 | 18:28-34 | |
| 81 | ద్రాక్షా తోటకు పనివారిని పిలచుట. #19. | పెరయ | 30 | 20:1-19 | | | |
| 82 | జెబదయి కుమారులు కుడి,ఎడమ స్థానములడుగుట | పెరయ | 30 | 20:20-28 | 10:32-45 | | |
| 83 | గ్రుడ్డి బర్తిమయి స్వస్థత*32 | యెరికో | 30 | 20:29-34 | 10:46-52 | 18:35-43 | |
| 84 | జక్కయ ఇంట బస | యెరికో | 30 | | | 19:1-10 | |
| 85 | మీనాలను గుర్చిన ఉపమానము. | యెరికో | 30 | | | 19:11-27 | |
| | యేసు యెరూషలేములో / బెతనియలో | | | | | | |
| 86 | పుట్టు గుడ్డివాని కన్నులు తెరచుట*28. | యెరూష | 30 | | | | 9:1-41 |
| 87 | గొర్రెలకు మంచి కాపరి - క్రీస్తు దైవత్వము. | యెరూష | 30 | | | | 10:1-42 |
| 88 | లాజరును బ్రతికించుట - మహాసభవారు చంప ప్రయత్నించుట*29. | బేతనియ | 30 | | | | 11:1-57 |
| 89 | బేతనియలో లాజరు ఇంట భోజనము. | బేతనియ | 30 ఏప్రెల్ 2<br>శని – రాత్రి. | | | | 12:1-11 |

| వ.సం | విషయము | స్థలము | కాలము | మత్తయి | మార్కు | లూకా | యోహాను |
|---|---|---|---|---|---|---|---|
| | V. శ్రమలవార చరిత్ర. యెరూషలేములో శ్రమ, మరణ, పునరుత్థానములు. | | | | | | |
| 90 | యేసు యెరూషలేములో ప్రవేశము - సేవ. | యెరూ - ఆది | క్రీ.శ.30 ఏప్రెల్ 2 | 21:1-17 | 11:1-11 | 19:28-44 | 12:12-19 |
| 91 | అంజురపు చెట్టు శపించ బడుట*33 - ఆలయము శుభ్ర పరచుట. | యెరూ | ఏప్రెల్ 3సోమ | 21:18-22 | 11:12-26 | 19:45-48 | |
| 92 | యేసు అధికారమును గూర్చిన ప్రశ్న. | యెరూ | ఏప్రెల్ 4మంగ్ల | 21:23-28 | 11:27-33 | 20:1-8 | |
| 93 | ఇద్దరు కుమారులు, దుష్ట కాపులు,.# 20,21. | యెరూ | మంగ్ల | 21:28-46. | 12:1-12 | 20:9-18 | |
| 94 | పెండ్లి విందు - పెండ్లి వస్త్రము. # 22. | యెరూ | మంగ్ల | 22:1-14. | | | |
| 95 | పన్ను, పునరుత్తానములను గూర్చిన ప్రశ్న. | యెరూ | మంగ్ల | 22:15-40 | 12:13-34 | 20:19-40 | |
| 96 | మెస్సీయాను గూర్చి క్రీస్తు పరిసయ్యులను అడుగుట. | యెరూ | మంగ్ల | 22:41-46 | 12:35-37 | 20:41-44 | |
| 97 | పరిసయ్యులు - శాస్త్రులు, యేసు విలపించుట. | యెరూ | మంగ్ల | 23:1-39 | 12:38-40 | 20:45-47 | |
| 98 | హెల్లెనీయులు యేసును చూడ గోరుట. | యెరూ | మంగ్ల | | | | 12:20-50 |
| 99 | రెండు కాసులు అర్పించిన విధవరాలు. | యెరూ | మంగ్ల | | 12:41-44 | 21:1-4 | |
| 100 | యెరూషలేము నాశనము - లోకాంతమును గూర్చి చెప్పుట. #23,24,29 | ఒలీవల | మంగ్ల | 24 | 131-37 | 21:5-36 | |
| 101 | పాపపు స్త్రీని ఆదరించుట. | ఒలీవల | మంగ్ల | | | 21:37-38 | 8:1-11 |
| 102 | పదిమంది కన్యకలు, తలాంతులు, గొర్రె మేకల ఉపమానములు.#25-27. | ఒలీవల | మంగ్ల | 25:1-46 | | | |
| 103 | శ్రమలగూర్చి నాల్గవసారి చెప్పుట, బెతనియలో కుష్టురోగి సీమోను ఇంట | బేతనీయ | మంగ్ల | 26:1-13 | 14:1-9 | 22:1-2 | 12:1-11 |
| 104 | యూదా క్రీస్తును అప్పగింప ఒప్పుకొనుట. | | ఏప్రెల్ 5 బుధ | 26:14-16 | 14:10-11 | 22:3-6 | |
| 105 | శిష్యులు పస్కాను సిద్ధ పరచుట. | మేడగది | ఏప్రెల్ 6 గురు | 26:17-19 | 14:12-16 | 22:7-13 | |
| 106 | శిష్యుల పాదములు కడుగుట. | మేడగది | గురు | | | 22:24-28 | 13:1-20 |
| 107 | చివరి పస్కా ఆచరణ. | మేడగది | గురు | 26:20-30 | 14:17-25 | 22:14-20 | 13:21-30 |

| వ.సం | విషయము | స్థలము | కాలము | మత్తయి | మార్కు | లూకా | యోహాను |
|---|---|---|---|---|---|---|---|
| 108 | శిష్యులకు చివరి హెచ్చరికలు. | మేడగది | గురు | 26:31-35 | 14:26-31 | 22:32-38 | 13:31-38 |
| 109 | క్రీస్తునందు విశ్వాసముంచుట | మేడగది | గురు | | | | 14 |
| 110 | ద్రాక్షావల్లిని గూర్చిన ఉపమానము | మార్గము | గురు | | | | 15 |
| 111 | పరిశుద్ధాత్మను గూర్చిన బోధ | మార్గము | గురు | | | | 16 |
| 112 | ప్రభువు మాదిరి విజ్ఞాపన. | | గురు | | | | 17 |
| 113 | గెత్సేమనెలో శ్రమలు. | | గురు | 26:37-46 | 14:33-42 | 22:39-46 | |
| 114 | యూదా అప్పగించుట - మల్కు చెవి స్వస్థ పరచుట*34. | గేత్సెమ | గురు | 26:47-53 | 14:43-50 | 22:47-52 | |
| 115 | అన్నా విమర్శ, కయప విమర్శ, పేతురు బొంకుట. | యెరూ | ఏప్రెల్ 7 శుక్ర | 26:57-75 | 14:53-72 | 22:54-65 | 18:12-24 |
| 116 | ఉదయమున మహా సభ విమర్శ. | | శుక్ర | 27:1-2 | 15:1 | 22:66-71 | 18:25-27 |
| 117 | యూదా ఉరి పెట్టుకొనుట. | యెరూ | శుక్ర | 27:3-10 | | | |
| 118 | పిలాతు మొదటి విమర్శ, హేరోదు విమర్శ, పిలాతు రెండవ విమర్శ. | | శుక్ర | 27:11-26 | 15:2-15 | 23:1-25 | 18:28-40 |
| 119 | సైనికులు కొట్టి అవమాన పరచుట, కురేనీయుడైన సీమోను | | శుక్ర | 27:27-32 | 15:16-22 | 23:26 | 19:1-17 |
| 120 | యేడ్చుచున్న స్త్రీలను ఆదరించుట-ద్రాక్షారసము పుచ్చుకొనకుండుట. | | శుక్ర | 27:33-34 | 15:23 | 23:27-33 | 19:17 |
| 121 | సిలువ వేయబడుట - మేకులచే కొట్టబడుట. | | శుక్ర | 27:35-49 | 15:24-34 | 23:34-45 | |
| 122 | సిలువపై ఏడు మాటలు. | | శుక్ర | 27:46 | 15:34 | 23:34, 43,46 | 19:26, 28,30 |
| 123 | క్రీస్తు మరణము. | | శుక్ర | 27:50-56 | 15:37-41 | 23:47-49 | 19:30-37 |
| 124 | క్రీస్తు సమాధి, { కావలి - ఏప్రెల్ 8 శని} | | శుక్ర | 27:57-66 | 15:42-47 | 23:50-56 | 19:38-42 |
| 125 | క్రీస్తు పునరుత్థానము - 11 ప్రత్యక్షతలు. | | ఏప్రెల్ 9 ఆది | | | | |
| 126 | యేసు యొక్క చివరి ఆజ్ఞ | | | 28:11-20 | 16:15-20 | 24:50-53. | |
| 127 | యేసు ఆరోహనము అపో. 1:1-11వ. | | | | | | |
| 128 | పెంతె కోస్తు పండుగ-పరిశుద్ధాత్మ భూమిపైకి దిగివచ్చుట.అపో 2:1-4వ. | | మే 29 | | | | |

## నాలుగు సువార్తల అధ్యాయముల విభజన - యేసు ప్రభువు సేవ (యోహాను 21:25)

| వ. నెం. | సంవత్సరము - స్థలము - అంశము | మత్తయి (రాజరికము)<br>2+2+3+3+3+3+2+2+4+4<br>సేవ20అ+సిలువ8అ=28అ<br>యూదులకు-ప్రసంగం-బోధ | మార్కు (సేవకత్వము)<br>4+3+2+1+3+3=16 అ<br>సేవ 10అ+సిలువ 6అ<br>రోమీయులకు-సూ.క్రి-ప్రకటన | లూకా (మానవత్వము)<br>3+3+3+3+3+3+3+3=24 అ<br>సేవ 18అ + సిలువ 6<br>గ్రీకులకు-ఉపమానం-చరిత్ర | యోహాను (దైవత్వము)<br>4+3+3+1+3+3+4=21అ<br>సేవ 11 అ+సిలువ 10 అ<br>అందరికి-దైవత్వం-సిద్ధాంతాలు |
|---|---|---|---|---|---|
| 1) | క్రీ.పూ।డిసెంబర్ యూదయ బెత్లహేము లో జననము-నజరేతులో బాల్యము | 1-2అ | - | 1-2అ | - |
| | | క్రీ॥పూ4-క్రీ.శ. 26 మధ్యలో 30 ఏండ్ల వయసువరకు గలిలయలోని నజరేతులో పెరుగుట (మత్త 2:22) క్రీ.శ.27-30 ప్రభువు బహిరంగ సేవ కాలము మూడు సంవత్సరముల కొద్ది మాసములని యోహాను సువార్త నుండి గమనించండి. మొదటి పస్కా 2:12 (క్రీ.శ. 27 ఏప్రిల్). రెండవ పస్కా 5:1 (క్రీ.శ. 28 ఏప్రెల్). మూడవ పస్కా 6:4 (క్రీ.శ. 29 ఏప్రిల్) నాల్గవ పస్కా 12:1 (సిలువ వేయబడుట - క్రీ.శ.30 ఏప్రిల్ 7). | | | |
| | క్రీ.శ.27, జనవరి యొర్దానులో బాప్తిస్మము -యూదయ-అరణ్యములో సేవకొరకై సిద్ధపాటు | 3-4అ | 1:1-13వ | 3-4:1-13వ | - |
| 2) | క్రీ.శ.27 యూదయ - సమరయ గలిలయ సేవ అంగీకరించబడి | - | - | - | 1-4 అ<br>యూదయ-గలిలయ-సమరయ (1అ.,2:13 - 3అ.)-(2:1-12, 4:43-54)- (4:1-42) |
| | | గలిలయలో సేవ | | | యెరూషలేములో సేవ |
| 3) a. | క్రీ.శ.28-29సం గలిలయ-యెరూషలేము సేవ అంగీకరించబడి | 5-18 అ<br>5-7అరాజ్యషరతులు (5 మనిషి మనిషికి మధ్య-6 దేవునికి మనిషికి మధ్య-7 హెచ్చరికలు) 8-10అ రాజు అధికారము సూ.క్రి.(8-9) - శిష్యుల నేర్పరచి పంపుట (10) | 1-9అ<br>1-4అ మొదటిరెండు సేవయాత్రలు. సూ.క్రి.(1-3)-కపెర్నహోములో 1దిన పరిచర్య (1)-మరలా చేసిన పరిచర్య (2,3) ఉపమానములు, ప్రకటనలు(4) | 4-9అ<br>4-6 అ శిష్యుల నేర్పరచుట, స్వస్థతలు (4) - విస్మయములు (5) - కొండమీద ప్రసంగము (6) | 5-10అ<br>5అ బేతెస్థకోనేటి దగ్గర సేవ |
| b. | నిరాకరించబడి | 11-13అ రాజు ప్రణాళిక (11బాప్తిస్మమిచ్చు యోహాను-12సబ్బాతు-13 (ఉపమానములు) 14-16అ రాజు ప్రభావము శక్తి సూ.క్రి.(14,15) - దేవుడైన క్రీస్తు (16) 17-18అ రాజ్య సమస్యలు రూపాంతరము (17)-దయ (18) | 5-7అ వరుసనాలుగు సేవ యాత్రలు (సేవలోని శక్తి-సూ.క్రి.) స్వస్థతలు (5) -యోహాను మరణము (6)-పారంపర్యాలు ఫెనెకయ సేవ (7) 8-9అ అయిదు ఆరు సేవ యాత్రలు (సేవకుని రాజ్యమును గూర్చిన ఉద్దేశము). శిష్యత్వము (8) రూపాంతరం (9) | 7-9అ. పాపాత్మురాలు (7) - స్వస్థతలు(8) -12 శిష్యులను సేవకు పంపుట, రూపాంతరము(9) | 6-7:1-12వ గలిలయలో దైవత్వ మును బుజువు పరచుట<br>7-10అ. యెరూషలేములో-జీవాహారము (7)-లోకమునకు వెలుగు (8)- కన్నులకు వెలుగు (9) - మంచికాపరి(10) |
| c. | యెరూషలేమునకు వెళ్ళుటకు మనసు | 20:17 | 10:32 | 9:51-62 | 10:40, 11:7 |
| | | పెరయ సేవ | | | బేతనియలో సేవ |
| 4) a. | క్రీ.శ. 30 జనవరి- మార్చి గలిలయ నుండి యెరూషలేముకు వెళ్ళుచు మార్గములోపెరయలోనిసేవ నిరాకరించబడి | 19-20అ<br>పరలోక రాజ్యమును గూర్చి శిష్యులకు బోధ | 10అ<br>దేవుని రాజ్యమును గూర్చిన బోధ | 10-18అ<br>శిష్యులకు విధులు- ఆధిక్యత-గుణములు 10-12అ. 70మంది శిష్యులను పంపుట(10) - బోధించుట(11,12) బేతనియ10:38-42) 13-15అ. మారుమనస్సు (13) - శిష్యత్వము (14) - తప్పిపోయి దొరుకుట (15) - 16-18అ శిష్యులకు బోధ. అస్తి(16) అభ్యంతరాలు (17) - ప్రార్థన (18) (గలిలయ-సమరయ మధ్యసేవ 17:11 -18:14వ) | 11అ<br>బేతనియలో చనిపోయి4 దినాలు సమాధిలో నున్న లాజరు బ్రతుకుట |
| | | మార్కుసువార్తలో గలిలయలోని 6సేవ యాత్రల మధ్య బయటి ప్రాంతములలోచేసిన సేవ.1) 3:13-19గలిలయ ఆవలికొండ 2) 5:2-20 గెరానీసుల దేశము 3) 6:29-53అరణ్యము 4)7:24-30 తూరు సీదోను 5)9:1-29 రూపాంతరపు కొండ | | | |
| b. | క్రీ.శ. 30 ఏప్రిల్ 1 యెరికోలోసేవ అంగీకరించబడి | రాజు ప్రభావము-ఇద్దరు గ్రుడ్డివారి కన్నులు తెరచుట 20:29-34వ | గ్రుడ్డిబర్తిమయి కన్నులు తెరచుట 10:46-53 | గ్రుడ్డివాని కన్నులు తెరచుట జక్కయ రక్షణ 18:34-19:27 | - |
| | బేతనియలోసేవ నిరాకరించబడి | రాజును గూర్చిన ప్రవచనము - యెరూషలేముకు ప్రయాణము | | | యేసుపాదాలకు మరియు అత్తరు పూయుట 12:1-11వ |
| | | 21:1-9వ | 11:1-10వ | 19:28-40వ | |
| 5) | క్రీ.శ.30 ఏప్రిల్ 2-6 వరకు(చివరి వారము) యెరూషలేములో-నిరాకరించబడి అంగీకరించబడి | 21-24అ<br>నిరాకరించబడి రాజ్యమును గూర్చిబోధించుట | 11-13అ<br>నిరాకరించబడి-యెరూషలేము మార్గమున చేసిన బోధ | 19-21అ<br>నిరాకరించబడి కుమారుడుగా రాజ్యమును గూర్చి చేసిన బోధ | 12-17అ (అంగీకరించబడి)<br>12-14అ. యెరూషలేము మేడగదిలోచేసిన బోధ- పాదాలు (13) - హృదయము (14) 15-17అ ఒలీవలకొండ మార్గమున చేసినబోధ. పెదవులు (15) - మనస్సు (16) - ఆత్మలో ప్రార్థన (17) |
| | క్రీ.శ.30 ఏప్రిల్ 7-9 మరణము- పునరుత్థానము వరకు యెరూషలేములో | 25-28అ<br>రాజు మరణము-పునరు త్థానము. | 14-16అ<br>మరణము - పునరుత్థానం-ఆరోహణం | 22-24అ<br>మరణము-పునరుత్థానం - ఆరోహణం-ఆత్మఅనుగ్రహ వాగ్దానం | 18-21అ<br>అన్యాయము తీర్పు - గబ్బతే, ప్రార్థన శ్రమలు-గెత్సెమనె, మరణము - |




శ్రీలత ఆఫ్‌సెట్, తెనాలి. 9247872191